సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 25 | అక్టోబర్ | 2024 | పేజీలు : 20




# సైకిల్ ర్యాలీతో అమరవీరులకు నివాళులు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

2 లో



# విద్యలో పోటీపడుతూ ప్రతిభ చాటాలి

- విద్యార్థి దశ చాలా కీలకమైనది
- ప్రతి విద్యార్థి చదువు పైన దృష్టి సారించాలి
- ఎస్ఎస్‌సి లో ఉత్తమ ఫలితాలు సాధించాలి
- ప్రభుత్వ పాఠశాల పిల్లల్ని స్వంత పిల్లలుగా చూసుకోవాలి
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క

2 లో








# అర చేతిలో సమాచారం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 24: రైతులు ఎలాంట ఇబ్బందులు పడకుండా తెల్ల బంగారం విక్రయించడానికి రైతన్నల కోసం ప్రత్యేక యాప్ ను రూపొందించారు. రైతులు కొనుగోళ్ల పరంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా సీసీఐ అధికారులు వన్ స్టాప్ వేర్ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో వాట్సప్ యాప్ రూపొందించారు. రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కు దీన్ని అనుసం ధానం చేశారు. రైతులు తెల్లబంగారం విక్రయించాలంటే గతంలో సిసిఐ కేంద్రాల వద్ద రోజుల తరబడి నిరీక్షిం చేవారు. సమస్యకు పరిష్కారంగా ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుక వచ్చారు. ఈ నేపథ్యంలో రైతులు

మిగతా 2లో..

తెల్ల బంగారం కోసం

ప్రత్యేక వాట్సప్ యాప్

వాట్సప్ నంబర్

8897281111

హాయ్ అని మెసేజ్

చేస్తే పూర్తి సమాచారం



2 లో

# కాజీపేట రైల్వే జంక్షన్ ను డివిజన్ గా అప్ గ్రేడ్ చేయాలి

నష్కల్ నుండి చింతలపల్లి గూడ్స్ లైన్ పై పునరాలోచించాలి

కాజీపేట రైల్వే హాస్పిటల్ ను మల్టిస్పెషాలిటీ హాస్పిటల్ గా అప్ గ్రేడ్ చేయాలి

ఎంపీ డా. కడియం కావ్య

# జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ కలకలం

- భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏసీబీ దాడులు
- ఓ కాంట్రాక్టర్ నుండి రూ. 20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పంచాయతీరాజ్ ఈ ఈ
- మరో ఇద్దరు అధికారులు
- వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ సాంబయ్య

2 లో



# ఆర్టీసీ బస్సులో మహిళ మృతి



కమలాపూర్ అక్టోబర్ 24 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వంగపల్లి గ్రామానికి చెందిన అంకిల్ల కవిత (36) అనే మహిళ గత కొద్ది రోజులుగా తీవ్రమైన జ్వరంతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకువెళ్ళి చికిత్స చేయించి తిరిగి తీసుకు వస్తుండగా ఆర్టీసీ బస్సు వంగపల్లి గ్రామానికి చేరుకోగానే ఆ మహిళ భర్త కుమారస్వామి లేపగా ఎంతకీ లేవకపోవడంతో మృతి చెందినట్లు తెలియడంతో కన్నీటి పర్యంతమయ్యారు.మృతురాలికి ఒక కూతురు ఇద్దరు కుమారులు ఉన్నారు. తమ తల్లి ఇలా బస్సులోనే మృతి చెందడం పట్ల వారు బోరున విలపించారు. దళిత సామాజిక వర్గానికి చెందిన ఆ కుటుంబం గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం కూడా వారికి రాలేదు. కనీసం ఉండడానికి సరైన ఇల్లు కూడా లేదని రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### అంకిళ్ల కవిత మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రణవ్ బాబు

ఆర్టీసీ బస్సులో మృతి చెందిన వంగపల్లి గ్రామానికి చెందిన అంకిళ్ల కవిత మృతి పట్ల హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కవిత అంత్యక్రియల కోసం తన అనుచరుడైన అదే గ్రామానికి చెందిన పోడేటి బిక్షపతి తో 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండ తిరుపతి, ఒర్సు తిరుపతి, అకునూరి సాంబయ్య, ఎల్కటి అనిల్, జూపాక కుమారస్వామి,జూపాక ఇస్తారి, చిలివేరు రవి, అంకిళ్ల రాజమల్లు,కొలుగురి కుమార్ పాల్గొన్నారు.

## కాజీపేట రైల్వే జంక్షన్ ను డివిజన్ గా అప్ గ్రేడ్ చేయాలి



కాజీపేట , అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): కాజీపేట రైల్వే జంక్షన్ ను డివిజన్ గా అప్ గ్రేడ్ చేయాలని, వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో రైల్వే పెండింగ్ ప్రాజెక్టుల పనులు పూర్తిచేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని తెలంగాణ, కర్ణాటక ఎంపీలతో దక్షిణ మధ్య రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్ నిర్వహించిన సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన కొత్త రైల్వే లైన్లు, రైల్వే అండర్ బ్రిడ్జ్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లు, లెవల్ క్రాసింగ్ గేట్ లు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, కొత్త ప్రాజెక్టులు తదితర అంశాలను ఎంపీ రైల్వే అధికారుల దృష్టికి తీసుకవెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వేకు ముఖ ద్వారంగా ఉన్న కాజీపేట రైల్వే జంక్షన్ ను డివిజన్ గా అప్ గ్రేడ్ చేయాలని, ఆ దిశగా రైల్వే బోర్డు , రైల్వే మంత్రి కి ప్రతిపాదనలు పంపాలని కోరారు. కొత్తగా చేపట్టనున్న నష్కల్ టు చింతలపల్లి గూడ్స్ రైల్ లైన్ నిర్మాణంపై పునరాలోచన చేయాలని తెలిపారు. కొత్త లైన్ ప్రతిపాదనలపై స్థానిక ప్రజా ప్రతినిధులను, రైతులను సంప్రదించకుండా నిర్ణయం తీసుకున్నారని దింతో స్థానిక రైతుల నుండి వ్యతిరేకత వస్తుందని వివరించారు. కాజీపేట జంక్షన్ లోని హాస్పిటల్ లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. వెంటనే హాస్పిటల్ లో సిబ్బంది నియమాకాన్ని చేపట్టడంతో పాటు మహిళా డాక్టర్ ను అపాయింట్ చేయాలని కోరారు. మ్యానిఫాక్చర్ యూనిట్ ను కోచ్ ఫ్యాక్టరీగా అప్ గ్రేడ్ చేసినందుకు రైల్వే శాఖకు ఎంపీ ధన్యవాదాలు తెలిపారు. ఫాతిమా నగర్ ఆర్ఓబి నిర్మాణ పనులు నత్త నడకన నడుస్తున్నాయని, కావున వెంటనే ఆర్ఓబి నిర్మాణ పనులను పూర్తి చేయాలని అన్నారు. కాజీపేట జంక్షన్ లో సరిపడా ప్లాట్ ఫామ్స్ లేనందున రైళ్ళ రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ప్లాట్ ఫామ్ లను పెంచాలని కోరారు. కాజీపేట జంక్షన్ ఆవరణలో బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బస్టాండ్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరారు. ఎంపీ ప్రస్థావించిన అంశాలపై సానుకూలంగా స్పందించిన రైల్వే అధికారులు రానున్న బోర్డు మీటింగ్ లో అంశాలను బోర్డు దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

# విద్యలో పోటీపడుతూ ప్రతిభ చాటాలి

ఏటూరు నాగారం అక్టోబర్ 24. మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులను ఉపాధ్యాయులు తమ స్వంత పిల్లలుగా చూసుకోవాలని, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు విద్యలో పోటీపడుతూ తమ ప్రతిభను చాటాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోనీ జెడ్పీ హెచ్ ఎస్ కంప్యూటర్ ల్యాబ్ లో (సి ఎస్ ఆర్ నిధులు మౌరిటెక్ ఐటి సంస్థ సౌజన్యంతో జిల్లాకు 100 కంప్యూటర్ల ను సరఫరా చేయగా) అందులో 10 కంప్యూటర్లను జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఐటిడిపీఓ చిత్ర మిశ్రా తో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి





అనసూయ సీతక్క విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తులో విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యతో పాటు విజ్ఞానం, క్రీడా స్ఫూర్తిని పెంపొందిం చుకోవాలని సూచించారు. విద్యార్థులు తమకు నచ్చిన సబ్జెక్టులను ఎంచుకొని ఇతర విద్యార్థులకు పోటీపడుతూ విద్యలో రాణించాలని సూచించారు. రానున్న రోజులలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల సంఖ్య పెంచాలని, అన్ని పాఠశాలల్లో డిజిటల్ తరహాలో విద్యార్థులకు విద్యను అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణినీ, ఎంఇఓ కొయ్యడ మల్లయ్య, హెడ్మాస్టర్, సాంబశివరావు,ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ కలకలం





భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 24 మేజర్ న్యూస్: భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్లో ఏసీబీ దాడులు కలకలం రేపాయి. గురువారం పక్కా సమాచారంతో ఏసీబీ అధికారులు కలెక్టర్ కార్యాలయ గృహ సముదాయంలోని పంచాయతీ రాజ్ కార్యాలయంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పంచాయతీరాజ్ ఈ ఈ దిలీప్ కుమార్, అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ ఏటిఓ చంద్రశేఖర్ సీనియర్ అసిస్టెంట్ శోభారాణి లు రూ.20 వేను లంచం తీసుకుంటూ ఏసీబి అధికారులకు పట్టుబడ్డారు. పూర్తి వివరాల్లోకి వెళితే మల్హర్ మండలం తాడిచెర్ల గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ సదానందం రూపాయలు 4 లక్షల పనులు చేయగా అందుకు సంబంధించిన బిల్లుల మంజూరు కోసం లంచంగా రూ. 20 వేలు డిమాండ్ చేశారు. దీంతో సదర్ కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను సంప్రదించి పక్క ప్రణాళికతో పంచాయతీరాజ్ కార్యాలయంలో డిమాండ్ చేసిన మొత్తాన్ని లంచంగా ఇస్తున్న క్రమంలో ఏ సి బి డి ఎస్ పి సాంబయ్య ఆధ్వర్యంలో దాడి చేసి పట్టుకున్నారు. లంచం తీసుకుంటున్న ముగ్గురు అధికారులపై కేసులు నమోదు చేసినట్లు ఏ సి బి డి ఎస్ పి సాంబయ్య తెలిపారు. కలెక్టరేట్ గృహ సముదాయం పంచాయతీరాజ్ కార్యాలయంలో ఏసీబీ దాడులు జరగడంతో జిల్లాలో కలకలం రేగింది.



# అర చేతిలో సమాచారం

మొదటి పేజీ తరువాయి..

ఎప్పుడు సరుకు తీసుకెళ్లాలనే సమాచారం నుంచి నగదు జమ వరకు సకల వివరాలు యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. వానాకాలం సీజన్లో పత్తి రైతులు, దిగుబడి అంచనా వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేశారు. సదరు సమాచారాన్ని సీసీఐ కేంద్రాలకు అందచేయడంతో వాట్సప్ యాప్ ద్వారా రైతులకు క్షణంలో వివరాలు తెలుసుకోవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సిసిఐ కేంద్రాల కొనుగోళ్ల తాజా వివరాలను యాప్లో అందుబాటులో ఉంచుతారు. కొనుగోళ్ల తాజా సమాచారం యాప్ ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులోకి వస్తుందని అధికారులు తెలిపారు.

### 8897281111ను సేవ్ చేసుకొని....

ఉమ్మడి జిల్లాలో పత్తి పంట చేతికొస్తుంది. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పత్తి తొలితీత పూర్తవగా విక్రయిస్తున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పత్తి కొనుగోళ్ల కు 8897281111 నెంబర్ తో ప్రత్యేక వాట్సప్ యాప్ ను రూపొందించారు.8897281111 వాట్సప్ నంబర్ ను సేవ్ చేసుకొని హాయ్ అని టైప్ చేసి వెంటనే వన్ స్టాప్ సిస్టమ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో అది తెరచుకుంటుంది. ఇందులో ఇంగ్లీష్, తెలుగు భాషల్లో కావాల్సిన దాన్ని ఎంపిక చేసుకుంటే అర్హత తనిఖీ , విక్రయ సమాచారం, తక్పట్టి వివరాలు , కేంద్రంలో వేచి ఉండే సమయం, ఇలా నాలుగు ఆప్షన్లు కనిపిస్తాయి. రైతులు సాగు చేసిన పత్తి వివరాలు రైతు ఎన్ని క్వింటాళ్ల వరకు విక్రయించుకునేందుకు అర్హత ఉందనేది మొదట కనిపిస్తుంది. ఒక వేళ రైతు విక్రయిస్తే ఎంత సరకు విక్రయించారు. చెల్లింపు డబ్బుల వివరాలు కనిపిస్తాయని అధికారులు తెలిపారు. సీరియల్లో ఉన్న వాహనాల సంఖ్య లోడింగ్ , అన్ లోడింగ్ వివరాలు వాట్సప్ యాప్ లో ప్రత్యేకం అవుతాయి. సరకు విక్రయించిన తరువాత తక్పట్టి వివరాలు, ధరల వివరాలు, నగదు ఎన్ని రోజుల్లో జమ అవుతుందో స్టేటస్ కూడా తెలుసుకోవచ్చునని వ్యవసాయ అధికారులు తెలిపారు.

## సైకిల్ ర్యాలీతో అమరవీరులకు నివాళులు

వరంగల్ క్రైమ్ అక్టోబర్ 24 సూర్య న్యూస్ : శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరిస్తూ యువత సైకిల్ ర్యాలీలో ఉత్సాహంతో పాల్గొనాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏజె పెడల్స్, ట్రై సిటీ సైకిల్ రైడర్స్ సంయుక్తంగా ఈ నెల 27వతేదిన ఉదయం 6గంటలకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నుండి ప్రారంభిస్తున్న సైకిల్ ర్యాలీకి సంబందించిన ప్రచార పోస్టర్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం సిపి కార్యాలయములో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేటి బిజీ జీవితంలో సైకిలింగ్ చేయడం కోసం కొద్ది సమయాన్ని కేటాయించడం అవసరమని, సైకిలింగ్ చక్కటి వ్యాయమని, యువత ఈ ర్యాలీ లో అధిక సంఖ్యలో పాల్గొని పోలీస్ అమరవీరుల కుటుంబాలకు బాసటగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజె పెడల్స్ యాజమాన్యం జయంత్, వరుణ్, ఆనంద్ ట్రైసిటీ రైడర్స్ అసోసియేషన్ సభ్యులు అనుమాండ్ల విద్యాసాగర్, కంకణాల సుధాకర్ రెడ్డి, కేదాసి వెంకటేశ్వర కుమార్, ఎంవి ప్రసాద్, రాజిరెడ్డి, మొదలవారు పాల్గొన్నారు.

# విద్యార్థుల పట్ల ప్రభుత్వ వివక్షత వల్లే పెండింగ్ ఫీజుల బకాయిలు

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

## ప్రభుత్వాలు మారినా విద్యార్థుల జీవితాలు మారటం లేదు

## ఫీజులు విడుదల చేయకపోతే చదువులు కొనసాగేదెలా

## ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ఎ స్టాలిన్

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిలకై ఛలో కలెక్టరేట్

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 24 (మేజర్ న్యూస్): రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులు చదువుకునేదెట్లని, రాష్ట్ర సర్కార్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతూ విద్యార్థుల పట్ల వివక్షతను చూపుతుందని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ఎ స్టాలిన్ మండిపడ్డారు. గురువారం ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా సమితి ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వందలాదిమంది విద్యార్థులతో భారీ ర్యాలీ ప్రదర్శనతో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు కలెక్టరేట్ లోకి చొచ్చుకు పోయేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో గేటు ముందు బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ఎ స్టాలిన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు 7650 వేల కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 13 లక్షల మంది విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇతర వృత్తివిద్య కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు వివిధ రకాల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించినప్పటికీ, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలలో డబ్బులు కట్టి టి.సి ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోలేక ఉన్నత చదువులను మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని, దీనితో విద్యార్థులు తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మేము కళాశాలలను నడుపలేమని ఆవేదన వ్యక్తం చేస్తూ గత కొద్ది రోజుల క్రితం నాలుగు రోజులు బంద్ చేసిన ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేకపోగా పెడచెవిన పెట్టడం సిగ్గు చేటని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఎన్నికల ముందు పదే పదే మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పి నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 10 నెలలు కావస్తున్న ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని, విద్యాశాఖ కూడా తన వద్దే పెట్టుకున్న విద్యాశాఖకి నిధులు కేటాయించి విద్యార్థులకు ఖర్చు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల పట్ల వివక్ష చూపుతున్నారని, రాష్ట్రంలో అనేక రకాల ఖర్చులు చేస్తూ అనేక చెల్లింపులు చేస్తున్న ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయడంలో చేస్తున్న నిర్లక్ష్యం దేనికి సంకేతం అని అన్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఫీజురీయింబర్స్మెంట్ పథకాన్ని తీసుకొచ్చారని, ఎంతో మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందారని, కానీ నేడు అధికారంలో ఉన్న అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తూ తూట్లు పొడుస్తుందని దుయ్యబట్టారు. ప్రభుత్వం పెండింగ్ ఫీజులను విడుదల చేయకుండా పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని, సర్కారు ఫీజులు చెల్లింపులు చేయకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యార్థుల పట్ల వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేవని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి మొద్దు నిద్రను వీడి పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను మొత్తం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిల విడుదల అయ్యే వరకు పెద్ద ఎత్తున దశల వారిగా ఉద్యమిస్తామని, త్వరలో ఛలో సచివాలయం నిర్వహిస్తామని ఎన్ ఎ స్టాలిన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ దివాకర్ టి.ఎస్ కి సమస్యలతో కూడిన మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్, జిల్లా నాయకులు అనుముల రాజు కుమార్, త్రికోవేల వేణు, అవాల హతిష్, భూక్య రోహిత్, శిరీష, సౌజన్య, 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.










# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రేవూరి

గీసుగొండ అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని నందనాయక్ తండా గ్రామానికి చెందిన భూక్యా రాజు ప్రమాదవశాత్తు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరామర్శించి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి,ప్రమాదం జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య,పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురా రెడ్డి,జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్,కొండేటి కొమురా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి వాలీబాల్ కు ఎంపికైన విద్యార్థిని

చిట్యాల, అక్టోబర్ 24 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలకు చెందిన శివాని రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గోక్కొండ బిక్షపతి తెలిపారు. ఈనెల 20న హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఉమ్మడి జిల్లా అండర్ 17 బాలికల వాలీబాల్ పోటీలలో భూపాలపల్లి జిల్లా తరపున ఆడిన శివాని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన శివాని ఈ నెల 25 నుంచి పెద్దపల్లి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటుందని ప్రిన్సిపాల్ బిక్షపతి చెప్పారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన విద్యార్థిని శివాని ని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, ఎస్ జి ఎఫ్ ఐ కార్యదర్శి రమేష్, పిఈటి శారద, పిడి వెన్నెల తదితరులు అభినందించారు.



# పశుగణన కార్యక్రమానికి సహకారం అందించాలి

జనగామ అర్బన్ , అక్టోబర్ 24, మేజర్ (న్యూస్): పశుగణన కార్యక్రమం పై సమగ్ర సమాచారాన్ని అందించి పశు సంవర్ధక శాఖ అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం 21వ అఖిల భారత పశుగణన పోస్టర్ ను జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు భారతదేశ వ్యాప్తంగా నిర్వహించే అఖిల భారత పశు గణన కార్యక్రమం ద్వారా ఇంటింటికి వచ్చే ఎన్యూమరేటర్స్ కు సహకరించి పశుగణన సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు. రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పశు అభివృద్ధికై చేపడుతున్న వివిధ పథకాల ద్వారా వ్యాధి నిరోధక టీకాలు, మందులు వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. పశు గణన సమాచారం సేకరణ కొరకు జనగామ జిల్లాలో 45 న్యూమరేటర్స్ ఉండగా, 23 మంది సూపర్వైజర్లు తోపాటు జిల్లా నోడల్ అధికారి ఈ పశుగణన సర్వేలో పాల్గొంటున్నందున పశు పెంపకం దారులు అధికారులకు సహకరించి సమగ్ర సమాచారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి రాధా కిషన్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చల్లా యువసేన మండల అధ్యక్షునిగా మంద రాజేందర్

గీసుగొండ అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) గత రెండు సంవత్సరాలుగా చల్లా యువసేన మండల అధ్యక్షునిగా కొనసాగుతున్న మంద రాజేందర్ మూడవసారి అధ్యక్షునిగా కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికున్నారు.కార్యదర్శిగా రంజిత్,ఉపాధ్యక్షులుగా మున్నా అజార్, కోశాధికారిగా గోనే నాగరాజు,సంయుక్త కార్యదర్శిగా అభిషేక్ ,కార్యవర్గ సభ్యులుగా అనిల్,కోటి, నరేష్,అభిరెడ్డి, ప్రవీణ్,చంటి,మహేష్ ,భాస్కర్, దిలీప్,ప్రవీణ్ ,రాము రాజశేఖర్, మహేందర్, శ్యామ్ ప్రశాంత్ ఎన్నికయ్యారు.





# పట్టాలిచ్చి... పట్టించుకోరా

**ఐదు నెలలు దాటిన ఇంటి స్థలాల పై స్పందించని అధికారులు**

**సింగరేణి అధికారుల తీరుపై నగరంపల్లి భూ నిర్వాసితుల నిరసన**

**ఓసి త్రీ ముందు ఆందోళన**

గణపురం అక్టోబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: ఐదు నెలల క్రితం పట్టాలిచ్చారు కానీ ఇప్పటివరకు సింగరేణి అధికారులు పట్టించుకోవడం లేదని నగరంపల్లి భూ నిర్వాసితులు గురువారం ఓ సి త్రీ ముందు ఆందోళన చేపట్టారు. ఓసి త్రీ నిర్వాసిత గ్రామమైన నగరంపల్లిలో సుమారు 83 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి వారి కి సంబంధించిన భూమిని సింగరేణి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సర్వే నిర్వహించి రామప్ప కాలనీ వెనుక భాగంలో 83 మందికి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించి పట్టాలిచ్చారు. నిర్వాసితులకు పట్టాలిచ్చి ఐదు నెలలు గడిచిన ఇప్పటివరకు కేటాయించిన భూమిని చదును చేయకుండా వదిలివేసారు. నిర్వాసితులందరూ రోజుల తరబడి సింగరేణి అధికారుల చుట్టూ తిరిగిన ఎవరూ స్పందించకపోవడంతో ఆందోళన చేపట్టారు. తమకు వెంటనే భూమిని చదును చేసి ప్లాట్లను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. తమ భూములను స్వాధీనం చేసుకున్న సింగరేణి అధికారులు మమ్మల్ని ఈసడించుకుంటున్నారని కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదని తమ గోడును పట్టించుకోవ డంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు తమకు కేటాయించిన ఐదు ఎకరాల స్థలాన్ని చదును చేసి నిర్వాసి తులందరికీ అప్పగించాలని వారు డిమాండ్ చేశారు.



# దేశం పట్ల ప్రేమ.. సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

**ఐదవ బెటాలియన్ కమాండెంట్ అలెక్స్**

**ఐదవ పోలీస్ బెటాలియన్ లో ఓపెన్ హౌస్**

గోవిందరావుపేట, అక్టోబర్ 24 (మేజర్ న్యూస్ సూర్య): విద్యార్థి దశ నుండే విద్యార్థులు దేశం పట్ల ప్రేమ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని ఐదవ బెటాలియన్ కమాండెంట్ టి అలెక్స్ అన్నారు. మండలంలోని చల్వాయి గ్రామంలో గల తెలంగాణ స్పెషల్ పోలీస్ ఐదవ బెటాలియన్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గురువారం ఓపెన్ హౌస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్,





జెడ్పిహెచ్ఎస్, కస్తూర్బా స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి అయినటువంటి బెటాలియన్ కమాండెంట్ టీ.అలెక్స్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తుకు ఆదర్శంగా నిలబడాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ మంచి అలవాట్లు అలవర్చుకొని, విద్యార్థి దశ నుండే గొప్పగా వారి యొక్క జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలని, దేశ భవిష్యత్తును నిర్మించాలని, దేశం పట్ల ప్రేమ, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించి అంకితభావం కలిగి ఉండాలని ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు పోలీస్ రక్షణ వ్యవస్థలో వాడేటువంటి వివిధ ఆయుధాలు, వాటి యొక్క పనితీరు గురించి బెటాలియన్ సిబ్బంది విద్యార్థులకు వివరించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం అనే అంశం మీద వ్యాసరచన కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్- ఎన్.పెద్దబాబు, అసిస్టెంట్ కమాండెంట్లు అనిల్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, కార్తీక్, సాల్మన్ రాజ్, శ్రీనివాసులు, అన్నయ్య, రాంప్రసాద్, ఇతర బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పరామర్శ

జఫర్ గడ్, అక్టోబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని వడ్డే గూడెంలో ఇటీవల మరణించిన ఇల్లందుల ఐలయ్య, ఇల్లందుల బొందమ్మ కుటుంబ సభ్యులను గురువారం స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తపరిచారు. అదేవిధంగా ఐలయ్య కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందించారు. పరామర్శించిన వారిలో నియోజకవర్గ నాయకులు మండల ఇంచార్జ్ పసునూరి మహేందర్ రెడ్డి, స్టేషన్గన్పూర్ నియోజకవర్గం బీసీ సెల్ కోఆర్డినేటర్ కుత్వాల కుమారస్వామి, మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి నజీర్, మాజీ ఏఎంసి డైరెక్టర్ పెంతల రాజకుమార్, తాటికాయల వరుణ్, గ్రామ శాఖ అధ్యక్షులు సింగారపు శ్రీధర్, ఎస్సీ సెల్ నాయకులు గుడ్డేటి స్వామి, సోషల్ మీడియా ఇంచార్జ్ కాట కృష్ణ, సముద్రాల నరసయ్య తదితరులు ఉన్నారు.



# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మెగా రక్తదాన శిబిరం

**రక్తదానం చేద్దాం ప్రాణదాతలు అవుదాం**

**జిల్లా ఎస్పీ డా.శబరీష్**

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 24 (మేజర్ న్యూస్): పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగలను స్మరిస్తూ ములుగు జిల్లా పోలీస్ జిల్లా హాస్పిటల్ యాజమాన్యం వారి సహకారంతో ఏర్పాటు చేసిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ కు జిల్లా ఎస్పీ డా శబరిష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ





అసాంఘిక శక్తుల నుండి కాపాడడంలో భాగంగా సమాజం కోసం, దేశం కోసం పోలీస్ అమరవీరులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేశారని వారి త్యాగాలను ఎప్పటికి వెలకట్టలేమన్నారు. వారి యొక్క ప్రాణ త్యాగాల వలన ఈరోజున మనమందరం శాంతియుతంగా ప్రశాంతంగా జీవించగలుగుతున్నామన్నారు. వారి యొక్క త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని వేరొకరి ప్రాణాలను కాపాడడంలో ముందడుగు వేస్తూ ఈ యొక్క రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని ఆపదలో ఉన్న ప్రాణాలను



రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని., ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి మనం చేసే రక్తదానం వారి ప్రాణాలు రక్షించడంలో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కాగా జిల్లా పోలీసులు అధికారులు అదనపు ఎస్పీ సదానందం, ఆర్ఐ తిరుపతిరెడ్డి పోలీస్ సిబ్బంది మొత్తంగా 50 యూనిట్స్ రక్తధానం చేసారు.అనంతరం రక్తదానం చెసిన వారీకి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏఆర్ సదానందం, ములుగు సీఐ శంకర్, రిజరవ్డ్ ఇన్స్పెక్టర్ హోంగారడ్స్ తిరుపతిరెడ్డి, రిజరవ్డ్ ఇన్స్పెక్టర్ సంతోష్, ములుగు ఎస్ఐ వెంకటేశ్వర్లు జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాళేశ్వరం వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలి

### పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### పురోగతిలో ఉన్న పనుల్లో వేగం పెంచాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

### కాళేశ్వరం పరిసరాల పరిశీలన అధికారులతో సమీక్ష



భూపాలపల్లి సూర్య ప్రతినిధి (కాళేశ్వరం)అక్టోబర్ 24 మేజర్ న్యూస్ : కాళేశ్వరం దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకల సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను అదేశించారు.గురువారం మహదేవపూర్ మండలం కాళేశ్వరం దేవాలయ కార్యనిర్వహణాధి కారి కార్యాలయంలో కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిపై దేవదాయ, రెవెన్యూ, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత నెలలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ, పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావులు దేవాలయ అభివృద్ధికి ప్రణాళికలు రూపకల్పనపై సమావేశం నిర్వహించి చేపట్టాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారనీ దేవాలయ అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికలపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.గోదావరిలో భక్తులు పుణ్య స్నానాలు చేసి వదిలిన దుస్తులు గోదావరిలో వేయకుండా ప్రత్యేకంగా ప్లాస్టిక్ డ్రమ్ములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గోదావరి నది ఒడ్డున ఏర్పాటు చేసిన మరుగుదొడ్డి నుండి వ్యర్థాలు గోదావరిలోకి వదలకుండా చేపట్టనున్న పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి తక్షణమే పనులు ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలని పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గోదావరి నది వొడ్డున మహిళలు, పురుషులు పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం బట్టలు మార్చుకునేందుకు గదులు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వచ్చే సంవత్సరం జరుగనున్న సరస్వతి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తులు వాహనాలు పార్కింగ్ కోసం ప్రయివేటు స్థలాలను గుర్తించి వాహనాలు పార్కింగ్ కు చర్యలు చేపట్టాలని తెలిపారు. 100 గదుల సత్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన పనులు నత్తనడకన జరుగుతున్నా యని చాలా ప్రాధాన్యత ఉన్న పనులని వేగవంతం చేయాలని సూచించారు. దేవాలయంతో పాటు పరిసరాల్లో ఓమ్ నమోశివాయా శివ నామస్మరణ వినిపించేలా చర్యలు తీసుకోవాలని దేవాలయ అధికారులను ఆదేశించారు. గోదావరి ఘాట్ వద్ద భక్తులకు 24 గంటలు సరఫరా అయ్యే జరిగేలా పనులను త్వరగా పూర్తి చేయాలని మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గోదావరి ఘాట్ వద్ద పురుషులకు, మహిళలకు ప్రత్యేకంగా శాశ్వత ప్రాతిపదికన 20 మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కార్యచరణలు సిద్ధం చేయాలని పర్యాటక శాఖఇంజినీరింగ్ అధికారు లను ఆదేశించారు. గుండం చెరువును ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసేందుకు సుందరీకరణకు ప్రతి పాదనలు అందించాలని సూచించారు. వ్యర్థాలు తరలింపుకు ప్రత్యేకంగా ట్రాక్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిరొంచ వెళ్లే గోదావరి వంతెనపై విద్యుత్ దీపాలు ఏర్పాటుకు విద్యుత్ శాఖ అధికారుల ద్వారా ప్రతిపాదనలు తయారు చేయిస్తామని తెలిపారు.అంతకుముందు ఆలయ అభివృద్ధికి ఇంజనీరింగ్ అధికారులు తయారు చేసిన ప్రతిపాదనలు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం గోదావరి ఘాట్ వద్ద నిర్మించతలపెట్టిన భక్తులు బట్టలు మార్చుకునే గదులు, మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మాయాక్ సింగ్, డిపిఓ నారాయణరావు, పంచాయతీరాజ్ ఈ ఈ దిలీప్, ఆలయ కార్యనిర్వహణ అధికారి మారుతి, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, డిటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు







## పూర్వ విద్యార్థుల.. ఆత్మీయ సమ్మేళనం మర్చిపోలేని జ్ఞాపకం...!

### చిన్ననాటి మిత్రుల జ్ఞాపకాలు జీవితంలో మరువలేనివి....!

### పూర్వ విద్యార్థి పాండవుల సంతోష్

మొగుళ్ళపల్లి అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య ): పూర్వ విద్యార్థుల.. ఆత్మీయ సమ్మేళనం జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకమని , చిన్ననాటి మిత్రుల జ్ఞాపకాలు మరుపురానివని వేములపల్లి పాఠశాల పూర్వ విద్యార్థి పాండవుల సంతోష్ అన్నారు. మండలంలోని వేములపల్లి గ్రామంలో చిన్ననాటి మిత్రులు 1997-1998 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన వారు కలుసుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువుల అనుభవాలు, మా నిజ జీవితంలో అనుభవించామని తెలిపారు. చెప్తే వినకుంటే దండించైనా భయం చెప్పి ప్రయోజకులు చేసిన గురువుల సేవలు మర్చిపోమన్నారు. ఎవరు ఏ వృత్తిలో స్థిరపడ్డ దాని వెనకాల గురు వు లు చెప్పిన మాటలే ఉన్నాయని పేర్కొన్నారు. ఏది ఏమైనా ఇన్నాళ్లకు గురువులను కలుసుకొని, మిత్రులతో గడపడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, దేవేందర్, నాగేంద్ర, జగదీశ్వర్, మదన్ మోహన్ రెడ్డి, దేవయ్య, నాగేశ్వర్ పూర్వ ఉపాధ్యాయులు తోపాటు, చిన్ననాటి మిత్రులు లోని లక్ష్మి, శ్రీదేవి, మల్లయ్య,అశోక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు పంటలకు సాగు నీరు అందించడమే లక్ష్యం

### కెనాల్స్, తూముల మరమ్మత్తు పనులు చేపట్టాలి

### బంజారా మాటు నిర్మాణానికి మంజూరు ఇవ్వాలి

### త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలి

### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్24,మేజర్ న్యూస్(సూర్య):రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దేవాదుల ప్రాజెక్టు ద్వారా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ప్రతీ ఎకరానికి రెండు పంటలకు గాను సాగు నీరు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.హైదరాబాద్ ఎర్రమంజిల్ లోని నీటి పారుదల శాఖ కార్యాలయంలో ఈఎన్ సీ నాగేందర్ రావుతో కలిసి నీటి పారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ వరకు ఉన్న మెయిన్ కెనాల్ అలాగే డిస్ట్రిబ్యూటరీస్లలో పేరుకు పోయినా పూడికను వెంటనే తొలగించాలని తెలిపారు.అదేవిధంగా స్టేషన్ ఘనపూర్ నుండి నవాబ్ పేట వరకు ఉన్న మెయిన్ కెనాల్ కు పడిన గండిని వెంటనే పూడ్చి వేయడంతో పాటు పూడికను తొలగించాలని కోరారు. అశ్వరావుపల్లి రైట్ మెయిన్ కెనాల్, డిస్ట్రిబ్యూటరీస్ లలో పూడిక తొలగించడంతో పాటు డిస్ట్రిబ్యూటరీస్ ఏర్పాటుకు అవసరమైన భూ సేకరణ సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అశ్వరావుపల్లి రిజర్వాయర్ కింద ఉన్న పూర్తి ఆయకట్టుకు నీరు అందించడానికి ఓటీలు, తూముల స్ట్రక్చర్ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. పాముసూరు వద్ద బంజారా మాటు నిర్మాణానికి పంపించిన ప్రతిపాదనలకు వెంటనే మంజూరు ఇవ్వాలని కోరారు. జఫర్గడ్ మండలంలోని దమ్నా చెరువుకు ఫిడర్ ఛానల్ తవ్వకాన్ని వెంటనే చేపట్టాలని, దానికి కావాల్సిన వర్క్ ఎస్టిమేషన్ ను ప్రభుత్వానికి పంపించాలన్నారు. ధర్మసాగర్ రిజర్వాయర్ కింద ఉన్న నక్కల తూముకు రిపేర్ చేయడంతో పాటు కూరుకుపోయిన డిస్ట్రిబ్యూటరీస్ లను పునరుద్ధరించాలని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ 4ఎల్ డిస్ట్రిబ్యూటర్ కి రెగ్యులేటర్ అమర్చాల్సిన అవసరం ఉందని, 3నెలల్లో టెండర్లు పిలిచి పనులు పూర్తి చేయాలని అన్నారు. బొమ్మకూరు లెఫ్ట్ మెయిన్ కెనాల్ పైన ఖిలషాపూర్ దగ్గర ఓటి నిర్మాణం చేపడితే ఆపైన ఉన్న గ్రామాలకు నీరు అందించవచ్చని కావున వెంటనే ఓటి నిర్మాణనాన్ని చేపట్టాలని అన్నారు. పై విషయాలపై సానుకూలంగా స్పందించిన ఈఎన్ సీ నాగేందర్ రావు వెంటనే అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వాటికీ అవసరమైన పరిపాలన అనుమతులు పొందాలని, నిర్దేశించిన సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సీఈ,ఎస్ఈలు, ఈఈలు, అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ పిడిఎఫ్ బియ్యం పట్టివేత

**అనధికారికంగా పిడిఎఫ్ బియ్యం**

**రవాణా చేస్తే కఠిన చర్యలు**

**వరంగల్ టాస్క్ ఫోర్స్ ఏసిపి ఎ.మధుసూదన్**



వరంగల్ క్రైం అక్టోబర్ 24 సూర్య న్యూస్: పేద ప్రజల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్న పిడిఎఫ్ బియ్యాన్ని అక్రమంగా నిలువల చేసి రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని వరంగల్ టాస్క్ ఫోర్స్ ఏసిపి ఎ.మధుసూదన్ హెచ్చరించారు. గురువారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఏసీపి మాట్లాడుతూ టాస్కోఫ్బర్స్ సిఐ జి.బాబులాల్ ఆధ్వర్యంలో మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు నిర్వహించారు. మహాలక్ష్మి పౌల్ట్రీ ఫార్మ్, అమ్మవారిపేటలో పక్క సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా అక్రమంగా కొనుగోలు చేసి నిల్వ ఉంచిన సుమారు 45 వేల విలువగల పిడిఎఫ్ బియ్యాన్ని గుర్తించి సీజ్ చేశారు. అక్రమ బియ్యం నిల్వ ఉంచిన వ్యాపారి వెలి శాల రాజేష్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టుగా తెలిపారు. ప్రభుత్వానికి సంబంధించి వ్యతిరేకంగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించిన పెట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఏసీపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టాస్కోఫ్బర్స్ సిఐ జి.బాబు లాల్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

### పోలీసు అమర వీరుల స్మారక ర్యాలీ తీసిన పోలీస్ బృందం



నెల్లికుదురు, అక్టోబర్ 24, మేజర్ న్యూస్(సూర్య): సమాజ సేవలో పోలీసులు ప్రముఖ పాత్ర పోషిస్తారని విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు నివాళులర్పిస్తూ గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ పోలీసు అమరవీరులఆశయాల కోసం కృషి చేస్తామని అన్నారు. సమాజంలోని ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు**



వర్ధన్నపేట అక్టోబర్24(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామంలో ఐకేపీ పౌర్ణమి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగ రాజు ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని రకాల వసతులు కల్పించామని తెలిపారు అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ .రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ,రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది అని ఏ గ్రేడ్కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయిచర్ ఉండాలి అని కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి



బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అధికారులకు తెలిపారు అనంతరం ప్యాక్స్ ద్వారా రైతుకు ఐదు లక్షల రూపాయల రుణం మంజూరు చేసిన చెక్కును రైతుకు అందజేశారు రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి కాల్ చేసి మీ సమస్యలను పరిష్కరించుకోగలరని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టేక్యాబ్ చైర్మన్ మర్నేని రవీందర్ రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆబ్బిడి రాజిరెడ్డి స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరబోయిన రాజు, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ తో పాటు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు సొసైటీ డైరెక్టర్లు మరియు గ్రామ మండల స్థాయి నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు, ఎమ్మార్వో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి విద్యుత్ మీటర్లు తప్పనిసరి

**విద్యుత్ డి ఈ మధుసూదన్**

**అదనపు ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన విద్యుత్ డిఈ, ఏఈ భార్గవి**

నెల్లికుదురుఅక్టోబర్ 24 మేజర్ న్యూస్(సూర్య): ప్రతిఇంటికి తప్పనిసరిగా విద్యుత్ మీటర్లు ఉండాలని తొర్రూర్ డిఈ మధుసూదన్ అన్నారు.గురువారం మం డలంలోనినరసింహుల గూడెం గ్రామ శివారు సుందర్ తండాలోవిద్యుత్ డి ఈ మధుసూదన్ తో కలిసి ఏ ఈ భార్గవి పర్యటించి,ఆలేరులోఅదనపు ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించారు.ఏఈ భార్గవి మాట్లాడుతూప్రభుత్వంఅమలు పరిచినగృహ జ్యోతి ఉచిత 200 యూనిట్లవిద్యుత్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రతి ఇంటికివిద్యుత్ మీటర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని,మీటర్లు లేనివారు అధికారులకు సహకరించాలని,938 రూపాయలు చెల్లించినట్లయి తే కొత్త మీటర్లు అమర్చుతారని తెలిపారు.ఆలేరు గ్రామంలోఎస్సీ కాలనీలో రెండు



లక్షల40 వేల రూపాయల విలువ గలఅదనపు ట్రాన్స్ ఫార్మర్ను ప్రారంభించినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో శ్రీరామగిరి సబ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సొసైటీ ఒక సమూహంలా ఉండాలి

**ఫైనాన్స్ ఏజెన్సీలా పనిచేయొద్దు**

**ముల్కనూర్ సొసైటీని ఆదర్శంగా తీసుకోవాలి**

**ప్రొఫెసర్ లు,శాస్త్రవేత్తలతో రైతులకు శిక్షణ ఇప్పించాలి**

**రైతుల కోసం సొసైటీ క్యాలెండర్ రూపొందించాలి**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

గీసుగొండ అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): ఊకల్ సొసైటీ వ్యాపార దృక్పథంతో నడుస్తున్నట్టు అనిపిస్తుందని,రైతులకు మేలు జరిగేలా సొసైటీ నిర్వహణ ఉండాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం ఊకల్ రైతు సేవా సహకార సంఘం పాలకమండలి,అధికారులతో కలిసి నిర్వహించిన సదస్సులో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు లాభం చేకూర్చేలా సొసైటీ పనితీరు ఉండాలని,మూడు నెలలకు ఒకసారి శాస్త్రవేత్తలు,ప్రొఫెసర్ లతో రైతులకు శిక్షణ ఇప్పించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు.రైతు సేవా సహకార సంస్థ నుండి అందిస్తున్న ప్రయోజనాలను రైతులు ఉపయోగించుకోవాలని అన్నారు.అర్హత కలిగిన ప్రతి రైతు లోన్ తీసుకొనే సదుపాయం ఉంది అని, రైతులకు పంటలపై అవగాహన కల్పించాలని అన్నారు.రైతు రుణమాఫీ వల్ల రైతు కుటుంబాల్లో ఆనందం నింపిందని, సొసైటీలు రైతులకు సేవా దృక్పథంతో ఏర్పడ్డాయని అన్నారు.సొసైటీలు కేవలం బ్యాంకింగ్ వ్యవస్థలో వ్యాపార దృక్పథంతో కాకుండా రైతుల ఆర్థిక సహాయ అభివృద్ధికి కృషి చేయాలని, ఫైనాన్స్ ఏజెన్సీలు కాదని అన్నారు.80 శాతం ప్రజలు రైతు కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడి పనిచేస్తున్నాయని అన్నారు.వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితే ప్రజల ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.రైతులకు సంబంధించి సొసైటీ క్యాలెండర్ రూపొందించాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను ప్రతి రైతుకు సక్రమంగా





అందేలా సొసైటీ కృషి చేయాలని కోరారు.అర్హత కలిగిన ప్రతి రైతుకు రెండు లక్షల లోపు రుణమాఫీ, రైతులకు ఉచిత విద్యుత్, 5 లక్షల రైతు బీమా కల్పిస్తున్నామని అన్నారు.సొసైటీలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రూ 500 బోనస్ తో పాటు గిట్టుబాటు ధర చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు.కాగా గ్రీన్ ఫీల్ హైవే లో భూములు కోల్పోతున్న రైతులు ఎమ్మెల్యేను కలిసి తమకు నచ్చిన ధర కల్పించాకే పనులు చేపట్టాలని,న్యాయం చేయాలని కోరారు.భూములు పోతున్న రైతులకు తప్పకుండా న్యాయం చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం అధికారిని నీరజ,సీఈఓ రమేష్ , గీసుగొండ తహసిల్దార్ రియాజుద్దీన్ ,సొసైటీ చైర్మన్ బొమ్మల రమేష్, వైస్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్ రామకృష్ణ రావు, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు

# త్వరితగతిన పూర్తి చేయాలి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 24, మేజర్ న్యూస్ సూర్య:అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను గురించి సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులలో ఏవైనా పెండింగ్ ఉన్నట్లయితే వాటిని త్వరి





తగతిన పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవోలు, ఎంఈవోలు, ఏఈలు రెగ్యులర్ గా పాఠశాలలను సందర్శించి విద్యుత్తు, తాగునీటి సరఫరా, టాయిలెట్స్ నిర్మాణ పనులు పూర్తయ్యాయా లేదా అనేది తనిఖీ చేయాలన్నారు. అనవసరమైన పనులను కాకుండా ప్రాధాన్యత కలిగిన పనులనే చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వంద శాతం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించేలా ప్రధానోపాధ్యాయులకు ఎంఈవోలు తెలియజేయాల న్నారు.ఈ సమావేశంలో డీఈవో వాసంతి, జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత, డిఆర్డివో నాగ పద్మజ, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఏఈలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమాన్ని నిర్వహించాలి

### స్వచ్ఛతనం-పచ్చదనం కార్యక్రమాలను పరిశీలన చేయాలి

### టెలికాన్ఫరెన్స్ లో ప్రత్యేక అధికారులను ఆదేశించిన

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: ప్రతి శుక్రవారం వసతి గృహాల్లో ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ,ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రతి విద్యార్థికీ నాణ్యమైన భోజనం అందించేలా మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, పల్లె ప్రకృతి వనాలు, రహదారుల వెంబడి పిచ్చి మొక్కలు తొలగింపు, స్వచ్ఛదనం - పచ్చదనం, మొక్కల సంరక్షణ చర్యలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరిశీలన తదితర అంశాలపై గురువారం మండల ప్రత్యేక అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేయాలని ఆదేశించారు. అలాగే మెనూ పాటిస్తున్నారా లేదా పరిశీలన చేయాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు మండల పర్యటనలో తప్పని సరిగా హాస్టల్స్, పాఠశాలలు తనిఖీ చేయాలని, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించి ఎక్కడైనా లోపాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. రహదారులు వెంబడి పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. ఇంటింటి నుండి సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డ్ లో వర్మి కంపోస్ట్ తయారు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫెరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత వ్యవధి లోగా లక్ష్యాలను సాధించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



జనగామ, అక్టోబర్ 24 , మేజర్ న్యూస్: ఉపాధిహామీ, నర్సరీలు, స్వచ్ఛ భారత్ మిషన్, ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్మెంట్, మహిళా శక్తి తదితర అంశాలలో నిర్దేశించుకున్న లక్ష్యాలలో ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ పథకాల ప్రగతిని సంబంధిత అధికారులతో గురువారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ తో కలెక్టర్ కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో 100 శాతం ప్రగతి సాధించాలన్నారు.దివ్యాంగులకి కూడా అవకాశం కల్పించాలన్నారు. ఈజీఎస్ పనులకు సంబంధించి వేతనాల చెల్లింపు లలో జాప్యం చేయరాదన్నారు.నర్సరీ ల లక్ష్యాలను సాధించేందుకు స్థానికంగా వినియోగించే మొక్కలను పెంచాలన్నారు. అటవీ శాఖ సహకారంతో న్యూట్రిషన్ ఆయుర్వేదిక్ మొక్కలు పెంచేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించు కోవాలన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ పథకం కింద ఇంటింటికి సోక్ పిట్లు, మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రధానంగా పాఠశాలల్లో ఎంఆర్సి సెంటర్స్ లలో గుర్తించి నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.పనులన్నీ నాణ్యతతో చేపట్టాలని వాటిపై స్పష్టత ఉండాలన్నారు.గ్రామాలలో చేపట్టే పనులకు ట్రాక్టర్, ట్యాంకర్లను వినియోగించు కోవాలని తెలిపారు.మహిళా శక్తి పథకం లో బ్యాంకు లింకేజీ రుణాలు త్వరితగతిన మంజూరు కొరకు మండల స్థాయిలో సమావేశం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో మాధురి షా, డి ఆర్ డి ఏ పిడి వసంత, డిప్యూటీ సీఈవో సరిత, అదనపు డిఆర్డిఏ పీడీలు శ్రీనివాస్, చంద్రశేఖర్, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధికి కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### ప్రభుత్వ చాతి ఆసుపత్రిని సందర్శించిన

### ఎమ్మెల్యే నాయిని, కలెక్టర్ పి ప్రావిణ్య

హనుమకొండ ప్రతినిధి,అక్టోబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: ఆసుపత్రి అభివృద్ధికి కావలసిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ కేయూ క్రాస్ రోడ్డు సమీపంలోని ప్రభుత్వ ఛాతి, క్షయ వ్యాధుల అసుపత్రిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యలు సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి






విభాగంతో పాటు మేల్, ఫిమేల్ వార్డులు, ఆర్ఐసీయూ, బ్రాంకోస్కోపీ రూమ్, సెమినార్ హాల్ ను పరిశీలించారు. ఆసుపత్రికి సంబంధించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, కావాల్సిన సదుపాయాలను గురించి ఎమ్మెల్యే, కలెక్టర్ ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీత, వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. ఆసుపత్రి భవన పునరుద్ధరణ చర్యలు, ఇతర మరమ్మతు పనులు చేయించాలని, పలు సదుపాయాలు కల్పించాలని వైద్యులు సిబ్బంది కోరగా ఆసుపత్రి అభివృద్ధికి కావాల్సిన ప్రతిపాదనలు పంపించాలని ఎమ్మెల్యే, కలెక్టర్ సూచించారు. కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని లలితాదేవి, రెవిన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో సి సెక్షన్‌లు తగ్గాలి

**వైద్యం అందించే ప్రతీ క్లినిక్ తప్పకుండ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**

**ప్రతీ ట్రీట్మెంట్ కి సంబందించిన ధరల పట్టిక ను ప్రదర్శించాలి**

**రోగుల వివరాలు హెచ్ఎంఐఎస్ సైట్ లో అందుబాటులో ఉంచాలి**

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

జనగామ అర్బన్ , అక్టోబర్ 24 ,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చాలా ఎక్కువ శాతం సి సెక్షన్ ప్రసవాలు అవుతున్నాయని, హాస్పిటల్ యాజమాన్యం సాధారణ ప్రసవాలను ప్రోత్సాహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సాధారణ ప్రసవాలు, రిజిస్ట్రేషన్, స్కానింగ్ మొదలగు అంశాల మీద జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యం వారితో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెల వరకు ప్రైవేట్ హాస్పిటల్ లో సి -సెక్షన్ డెలివరీ లు తగ్గాలని,నార్మల్ డెలివరీలు అయ్యేలా డాక్టర్ లు చొరవ చూపాలన్నారు. సీ సెక్షన్ ఆపరేషన్ లు ఎన్ని అవుతున్నాయో అనే వివరాలను వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా అందించిన ఫార్మాట్ ప్రకారం ప్రతి నెల 5 వ తేదీన వివరాలను అందించాలన్నారు. ఏ హాస్పిటల్ అయితే తీరు మార్చుకోకుండా సాధారణ ప్రసవాలు కాకుండా సి సెక్షన్ లను చేస్తున్నారో వారి పై క్లినికల్ ఎష్టబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.మెడికల్ ప్రాక్టీస్ చేసే ప్రతీ క్లినిక్ తప్పకుండ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ ఇంకా అవ్వకుండా ప్రాక్టీస్ చేసుకునే హాస్పిటల్ యాజమాన్యం వచ్చే నవంబర్ 15 వరకు రిజిస్ట్రేషన్ ను తప్పకుండ చేసుకోవాలన్నారు. ట్రీట్మెంట్ ఏ అయిన రిజిస్ట్రేషన్ ఉన్న హాస్పిటల్ ద్వారా మాత్రమే జరగాలన్నారు. మహిళల ఆరోగ్యం గురించి ఆలోచించకుండా సి సెక్షన్ లు చేసే హాస్పిటల్స్




పై రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్ చేసే హాస్పిటల్ ల మీద స్పెషల్ టీమ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుందన్నారు. టీం ఇచ్చిన రిపోర్ట్ ను ఆధారం చేసుకోని ఆయా ప్రవేట్ హాస్పిటల్ వారి మీద,ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్ చేసే వారి పైన చర్యలు తప్పవన్నారు. ప్రతీ స్కానింగ్ సెంటర్ వారు



ఫామ్ ఎఫ్ ను పూరించి కార్యాలయానికి పంపాలని, రేడియోలజిస్ట్ మాత్రమే స్కానింగ్ చేయాలన్నారు. ప్రతీ ట్రీట్మెంట్ కి సంబందించిన ధరల పట్టిక ను , అలాగే హాస్పిటల్ రిజిస్ట్రేషన్ పత్రం అందరికి కనపడేలా ప్రతీ హాస్పిటల్ లో ప్రదర్శించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రయివేట్ హాస్పిటల్ లో వైద్యం తీసుకునే రోగుల వివరాలు హెచ్ఎంఐఎస్ వెబ్ సైట్ లో అందుబాటులో పెట్టాలన్నారు. సమావేశం లో డిఎంహెచ్ఓ డాక్టర్ రవీందర్ గౌడ్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, వ్యాక్సినైజేషన్ ప్రాగ్రాం ఆఫీసర్ స్వర్ణ కుమారి, డిప్యుటీ డిఎంహెచ్ఓ సుధీర్, జిల్లా లోని అన్ని ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్ లు పాల్గొన్నారు



## సోమేశ్వర్ ను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

వర్ధన్నపేట అక్టోబర్ 24(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన కుల్ల సోమేశ్వర్ అనారోగ్యంతో హైదరాబాదులో ని మ్యాక్స్ కేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, కార్యకర్తలతో కలిసి పరామర్శించారు ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా నాయకులు చొప్పరి సోమయ్య, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, ఆత్మ డైరెక్టర్ గుజ్జ గోపాలరావు, మాజీ సర్పంచ్, మాజీ ఇల్లంద మార్కెట్ చైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డి, దమ్మన్నపేట గ్రామ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి దుగ్యాల మాధవరావు లు, మాక్స్ కేర్ హాస్పిటల్ ఓనర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చెందిన గ్రామ పంచాయతీల నివేదిక పంపాలి

**భారత ప్రభుత్వ కార్యదర్శి వి. శ్రీనివాస్**

**ఉత్తమ సర్పంచుల ఆహ్వానం కొరకు కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్**

వరంగల్ ప్రతినిధి అక్టోబర్24 మేజర్ న్యూస్(సూర్య): స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల కొరకు 2025 న ప్రత్యేక అతిథిగా ఉత్తమ సర్పంచ్ లను ఆహ్వానించుట కోసం ప్రతిపాదనలు మార్గదర్శకాలు పంపించుట కై గురువారం న్యూఢిల్లీ నుండి భారత ప్రభుత్వ కార్యదర్శి వి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడమైనది.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి,జడ్పీ సీఈవో రామ్





రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి కల్పన పాల్గొనడమైనది.ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హర్ ఘర్ జల్ యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, మిషన్ ఇంద్రధనుష్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, ప్రధానమంత్రి మాతృ వందన యోజన,ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన,ప్రధానమంత్రి ముద్ర యోజన,ప్రధానమంత్రి పోషణ యోజన,రైతుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు పథకం లో లబ్ధి దారులు లబ్ధి పొంది వారి జీవన విధానంతో పాటు ప్రతి గ్రామం ఏవిధంగా అభివృద్ధి కి చెరువులో ఉన్నాయో వాటిని గురించి ప్రతి జిల్లా నుండి రెండు గ్రామాలను ఎంపిక చేసి నవంబర్ 30 లోగా నివేదికలు పంపాలని సూచించడమైనది.వీడియో కాన్ఫరెన్స్ అనంతరము జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అభివృద్ధి చెందిన రెండు గ్రామపంచాయతీలను ఎంపిక చేసి నిర్ణీత గడువులోపు నివేదికలు సమర్పించాలని జిల్లా పంచాయతీ అధికారి కల్పన ను,సంబంధిత అధికారులను ఆదేశించారు.

## పలు రైళ్ల హాల్టింగ్ మరియు ఇజ్జత్ పాస్ పునరుద్ధరణ చేయాలి

**మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ఎంపీలతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,సౌత్ సెంట్రల్ రైల్వే జీ ఎం అరుణ్ కుమార్ జైన్ ఆధ్వర్యంలో గురువారం కీలక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎంపీలు రఘురాం రెడ్డి, కడియం కావ్య, మరియు ఇతర ఎంపీలు రైల్వేశాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ పలు రైళ్ల హాల్టింగ్, కొత్త రైల్వే లైన్, రైల్వే అండర్ బ్రిడ్జిలు,ఇజ్జాత్ పాస్ మరియు అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో తిరువనంతపురం-రప్తి సాగర్, గరీబ్ రథ్ ఎక్స్ప్రెస్, గ్రాండ్ ట్రంక్ ఎక్స్ప్రెస్, ఏపీ ఏసీ ఎక్స్ప్రెస్, వందే భారత్ ఎక్స్ప్రెస్ ,కేసముద్రం రైల్వే స్టేషన్లో గతంలో కేసముద్రం రైల్వేస్టేషన్లో హాల్టింగ్ కలిగి ఉండే బీదర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్,పద్మావతి ఎక్స్ప్రెస్ (అప్),కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్,సాయినగర్ షిర్డీ, సాయినగర్ షిర్డీ వీక్లీ ఎక్స్ప్రెస్ లను పునరుద్ధరించాలని కోరారు.అదే విధంగా ముఖ్యంగా ఆ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగునంగా నాగర్ సోల్ ఎక్స్ ప్రెస్,ఇంటర్సిటీ ఎక్స్ ప్రెస్ ఈ రెండు రైళ్లు కేసముద్రంలో హాల్టింగ్ ఇప్పిస్తే హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణీలకు సౌకర్యంగా ఉంటుందన్నారు.రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరణ చేయాలని కోరారు.నెక్కొండ రైల్వే స్టేషన్ లో ఇంటర్సిటీ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్, శాతవాహణ ఎక్స్ప్రెస్, చార్మినార్ ఎక్స్ప్రెస్, నవజీవన్ ఎక్స్ప్రెస్, షిరిడి ఎక్స్ప్రెస్, కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ లను హాల్టింగ్





కల్పించాలని కోరారు.తాళ్ల పూసపల్లి వద్ద గేట్ నెంబర్ 79 ఎస్ నెంబర్ 428/10-12 వద్దా అండర్ పాస్ బ్యాలెన్స్ పనులు పూర్తి చేయాలన్నారు.డోర్నకల్ రైల్వేస్టేషన్లో పద్మావతి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్, కోణార్క్ ఎక్స్ప్రెస్, నాగర్సోల్ ఎక్స్ప్రెస్ లను హాల్టింగ్ కల్పించాలని కోరారు.మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో తాము ప్రతిపాదించిన అంశాలను పరిగణలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు.వారితో పాటు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, జూలకంటి సీతారాం రెడ్డి తదితరులు ఉన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

### వెంకటాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బండారి కుమార్

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 24సూర్యా మేజర్ న్యూస్ : రక్తదాతలు ప్రాణదాతలతో సమానమనివెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ అన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వారి త్యాగాలను స్మరిస్తూ ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ ఎం బి గెస్ట్ హౌస్ నందు పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తం కేంద్రంలో వెంకటాపురం,



వాజేడు, పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు చెందిన యువకులు రక్తదానం అందించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు



కోల్పోతున్నారన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. అమరుల త్యాగ ఫలంగానే



ప్రజలందరూ శాంతియుతంగా ఉన్నారని అన్నారు. వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ సిఆర్పిఎఫ్ సిబ్బంది సివిల్ పోలీసులు పాల్గొన్నారు

# సుడిగాలి పర్యటనలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కు చుక్కెదురు

**ఎమ్మెల్యే పై అసహనం వ్యక్తం చేసిన మున్సిపాలిటీ కాంగ్రెస్ కార్యకర్తలు**

**ఇందిరమ్మ కమిటీల పోస్టుల పంచాయతీ?**

**పాత కార్యకర్తలకు గుర్తింపు ఏది అని నిలదీత?**

వర్ధన్నపేట అక్టోబర్ 24(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట నియోజకవర్గ లోని రాంనగర్,దమ్మన్నపేట,మున్సిపాలిటీ, ఇల్లంద గ్రామాలల్లో ఎఫ్‌ఏసిఎస్, ఫీఏసిఎస్, ఐకెపి చౌటపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను టెస్కాబ్ ఛైర్మన్ రవీందర్ రావు తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే





కె.ఆర్ నాగరాజుని మున్సిపాలిటీ కేంద్రంలోని 5,7,8,9,12 వార్డుల కాంగ్రెస్ కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీల వల్ల పాత కార్యకర్తలకు అవకాశం ఇవ్వకుండా బి.ఆర్.ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన వారికి ప్రాధాన్యం ఇచ్చి వారి పేర్లను ప్రకటించడం ఏంటని పార్టీ జెండా పట్టుకోని గెలిపించిన కార్యకర్తలకు గౌరవం ఇవ్వడం లేదు అని తిరగబడ్డారు, ప్రజాపాలనలో పేద ప్రజలకు ఎం చేశారో చెప్పాలని నిలదిస్తుండగా ఎమ్మెల్యే కాన్వాయ్ ఎక్కి అక్కడినుండి వెళ్లిపోవడంతో తండా వాసులు ఇంకింత ఆగ్రహానికి లోనయ్యారు. అడుగుతున్న కూడా మాకు ఎలాంటి సమాధానం చెప్పకుండా వెళ్లడంతో అసహనానికి గురైయ్యారు.ఎమ్మెల్యే స్థానిక నాయకులకు చరవాణిలో సంప్రదించి కార్యకర్తలందరికి సముచిత స్థానం కల్పించాలని తెలపడం కొసమెరుపు



## పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

గీసుగొండ అక్టోబర్ 24 మేజర్ న్యూస్(సూర్య)ఆపద సమయంలో ప్రాణదానంగా రక్తదానం ఉపయోగ పడుతుందని,ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని డిసిపి పి.రవీందర్ అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మామునూరు డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని ఆయన అన్నారు.కార్యక్రమంలో మామునూరు ఏసిపి బి.తిరుపతి, గీసుగొండ సీఐ ఎ.మహేందర్, ఎస్.ఐ కె.కుమార్ పాల్గొన్నారు.కాగా గీసుగొండ పిఎస్ ఆధ్వర్యంలో 50 మంది రక్తదాన శిబిరంలో పాల్గొన్నట్లు సీఐ మహేందర్ తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవడంలో భేష్

**కేంద్ర గ్రామీణాభివృద్ధి లైవ్లివుడ్ మానిటరింగ్ టీం సభ్యులు సుబ్రహ్మణ్యంరెడ్డి, జయప్రకాష్**

**ఎల్లాయ గూడెం, లింగాపురం గ్రామాలలో కేంద్ర బృందం పర్యటన**

చెన్నారావుపేట అక్టోబర్ 24 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఎల్లాయ గూడెం, లింగాపురం గ్రామాలలో కేంద్ర గ్రామీణాభివృద్ధి లైవ్లివుడ్ మానిటరింగ్ టీం సభ్యులు సుబ్రహ్మణ్యంరెడ్డి , జయప్రకాష్ లు గురువారం పర్యటించారు. ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో ఏ విధంగా వినియోగించుకుంటున్నారో గ్రామ సంఘం మహిళలను, లబ్ధిదారులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మొదటగా ఎల్లాయగూడెం, రెండవ గ్రామం లింగాపురంలో పర్యటించిన టీం సభ్యులు మహిళా సంఘాల ద్వారా జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో పొందుతున్న వివిధ పథకాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. బ్యాంకుల ద్వారా అందుతున్న సేవలు, బీమా సేవలు, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలు లబ్ధి పొందిన సభ్యులచే ముచ్చటించడం జరిగింది. కేంద్ర టీం సభ్యులు సుబ్రహ్మణ్య రెడ్డి, జయప్రకాష్ లు మాట్లాడుతూ మహిళా సంఘాల పనితీరు, వారు ఆర్థికంగా ఎదిగిన తీరు, ప్రశంసనీయమని మానవీయ కోణంలో ఒకరి



కోసం అందరూ సహాయ సహకారాలు అందించుకోవడం గొప్ప విషయమని తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిస్థాయిలో సాధించడంతో పాటు మహిళలు క్రియాశీలకంగా పనిచేశారని కొనియాడారు. గ్రామంలో ఉపాధి హామీ ద్వారా చేపట్టిన ఏవెన్యూ ప్లాంటేషన్, ఎమ్ఐ ట్యాంక్ బండ్ కార్యక్రమాలు, ఎస్సారెస్పీ కెనాల్, ఆయిల్ ఫామ్, మొదలగునవి ఫీల్ విజిట్ చేసి తెలుసుకున్నారు. మహిళా సంఘాల ద్వారా చేపట్టిన ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రశంసించారు.రెండు గ్రామాలలో జరిగిన ఈ కార్యక్రమాలను ఉద్దేశించి చెన్నారావుపేట మహిళలు ఆర్థిక అభివృద్ధిలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకోవడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. మహిళలు మానవీయ కోణంలో మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని అధికార బృందం ఉపాధి హామీ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బంది మంచి సమన్వయంతో పనిచేస్తున్నారని రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు మీ టీం సాధించాలని కేంద్ర టీం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నల్ల శ్రీవాణి, డిఆర్డిఓ కార్యాలయం నుండి లైసెనింగ్ పర్సన్ సుధాకర్, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్, ఏపీవో అరుణ, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు శ్రీలత, సుజాత, మంజుల, కట్టయ్య, ఉపాధి హామీ సిబ్బంది సురేందర్, సత్యనారాయణ సింగ్, ఫీల్ అసిస్టెంట్లు, వివోఏలు, రెండు గ్రామాల గ్రామైక్య సంఘం అధ్యక్షులు, మహిళా సంఘ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శాంతినగర్ గుట్టల మట్టి తవ్వకాలను ఆపాలి



చిట్యాల, అక్టోబర్ 24 మేజర్ న్యూస్: మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్ గుట్టల నుంచి అక్రమంగా ఎర్ర మట్టి తవ్వకాలను ఆపాలని సిపిఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గుట్టల్లో అక్రమ మొరం ఐరన్ ఓర్ దందా మళ్ళీ మొదలైందని సంబంధిత రెవిన్యూ మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గత కొన్ని నెలల క్రితం అక్రమార్కులు జెసిబి ట్రాక్టర్లతో అక్రమంగా మొరం ఐరన్ఓర్ ను తరలించారని ఇప్పుడు మళ్లీ గత మూడు రోజుల నుండి అదే దందా ను యతేచ్చగా జరుపుతున్నారని చెప్పారు. గుట్టలోని టేకుల బోడు గుట్టను అక్రమార్కులు మొరం దందాతో దాన్ని పూర్తిగా అంతం చేశారని ఆరోపించారు. ప్రభుత్వాలు మారిన అదే అక్రమ దందా కొనసాగుతూ ఖనిజ సంపదను సహజ వనరులను దోచుకోవడం ఆగడం లేదన్నారు. శాంతినగర్ గుట్టలకు సంబంధించిన 172 ఎకరాల భూమిని అక్రమంగా కొంత మంది పట్టా చేసుకొని గుట్టలు మావే అంటూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని గుట్టలు ప్రజా సంపద ను ప్రభుత్వాలు కాపాడాలని, అక్రమంగా తరలి పోతున్న ఐరన్ ఓర్ మొరం దందాను ఆపాలని జిల్లా అధికార యంత్రాంగం స్పందించి శాంతినగర్ గుట్టలను కాపాడాలని కోరారు.

## గ్రామాలలో నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలి

### మిషన్ భగీరథ ఇంట్రా శిక్షకుడు సూరజ్



చెన్నారావుపేట అక్టోబర్ 24 (సూర్య మేజర్ న్యూస్): గ్రామాలలోని మంచినీటి సహాయకులు ఎప్పటికప్పుడు నీటి నాణ్యతను పరిశీలించాలని మిషన్ భగీరథ ఇంట్రా శిక్షకుడు సూరజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆశాజ్యోతి మండల సమైక్య కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెండవ రోజు మిషన్ భగీరథ శాఖ వరంగల్ వారి ఆధ్వర్యంలో గ్రామాలలోని మంచినీటి సహాయకులకు నీటి నాణ్యత పరిశీలన, పరిరక్షణ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మంచినీటి సహాయకులకు నీటి నాణ్యతను ఏ విధంగా పరిశీలించాలో కిట్ల ద్వారా చేపిస్తూ వివరించారు. అనంతరం మంచి నీటి నాణ్యత పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ రణధీర్, గ్రిడ్ ఏఈ వంశీ, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, గ్రామాలలోని మంచినీటి సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బెటాలియన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం




వరంగల్ ప్రతినిధి అక్టోబర్24 మేజర్ న్యూస్(సూర్య): ఖిలా వరంగల్ మండలం మామునూర్ లోని నాలుగవ బెటాలియన్ పోలీస్ క్యాంప్ లో అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బెటాలియన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమాండెంట్ బి. రామ్ ప్రకాష్ లాంచనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులకు బెటాలియన్ సిబ్బంది వివిధ రకాలైన ఆయుధాలు వాటిని ఉపయోగించే విధానం గురించి వారికి అవగాహన కల్పించారు. అలాగే బెటాలియన్ లో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ నుండి ఏ ఆర్,ఎస్ ఐ ర్యాంక్ వరకు 'సమాజంలో పోలీస్ ప్రతిష్టను మెరుగుపరచడంలో నా పాత్ర'అనే అంశంపై అలాగే ఆర్ఎస్ఐ నుంచి ఆర్ ఐ ర్యాంకు అధికారులకు 'సౌండ్ మైండ్ ఇన్ ఎ సౌండ్ బాడీ 'అనే అంశాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాసరావు,రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు రవి,సర్వర్,వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్,అశోక్,కృష్ణ ,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలి

**బాలుర వసతి గృహమును ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి సీతక్క**

**విద్యార్థులతో కలిసి మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ భోజనాలు**



ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 24 (మేజర్ న్యూస్) : తలిదండ్రులు విద్యార్థులపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చేలా విద్యార్థులు చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. గురువారం రాత్రి 8.00 గంటల ప్రాంతంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కళాశాలల బాలుర వసతి గృహమును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తొ కలసి మంత్రి సీతక్క ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ హాస్టల్లో అందిస్తున్న భోజన, వసతి సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు వసతి గృహాలను బలోపేతం చెయ్యడం మా ప్రభుత్వ లక్ష్యమని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం కోసం మా అధికారులు ఎప్పటికప్పుడు వసతి గృహాలను సందర్శిస్తున్నారు. గురువారం రాత్రి జిల్లా లోని అన్ని



హాస్టలలో అక్కడే రాత్రి బస చెయ్యడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవటం కాదు ఇష్ట పడి చదవాలి మీ తల్లీ తండ్రులు మీ పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చెయ్యవద్దు అని మీకు వసతి గృహాల్లో ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి గాని జిల్లా కలెక్టర్ దృష్టికి గాని నేరుగా తీసుకు రావచ్చు అని ఈ జిల్లా అధికారులు నిరంతరం హాస్టళ్లు సందర్శించాలనీ అక్కడ ఉన్న అసౌకర్యాలు గుర్తించి వెంటనే వాటిని పరిష్కరించాలని ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలలు మంచి ఫలితాలు తీసుకురావాలని మంత్రి అన్నారు. తర్వాత విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మానస, ఎంపీఓ రహీం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మాదిగల ధర్మ యుద్ధంకు కదలి రావాలి

**ప్రతీ కార్యకర్త మహాసభను విజయవంతం చేయాలి**

**ఎం.ఈ.ఎఫ్ వరంగల్ ఇంచార్జి జిల్లా పల్లె ఉదయ్ మాదిగ**



వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 24 సూర్య న్యూస్ : ఈ నెల 26న మాన్యశ్రీ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే మాదిగల ధర్మయుద్ధ సభ దద్దరిల్లాలని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ వరంగల్ ఇంచార్జి జిల్లా పల్లె ఉదయ్ మాదిగ పిలుపునిచ్చారు. గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో జె.అనిల్ కుమార్ మాదిగ, ఈ నర్సింగరావు మాదిగ ఆధ్వర్యంలో గురువారంనిర్వహించిన సమావేశంలో పల్లె ఉదయ్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1న వెలువడిన సుప్రీంకోర్టు తీర్పు మేరకు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 26 వ రోజున హనుమకొండ జిల్లా హంటర్ రోడ్ నందు జరగబోయే ధర్మ యుద్ధ మహాసభకు ప్రతి ఒక్క మాదిగ ఉద్యోగులు ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి అనుబంధ సంఘాలు ఏకమై ప్రజలను తరలించాలని అన్నారు. ప్రతి ఒక్క మాదిగ కుటుంబం కార్యోన్ముకులై సభను విజయవంతం చేసినప్పుడే మాదిగ కుటుంబాలకు వర్గీకరణ న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ బి.ప్రసాద్ మాదిగ, కే.సతీష్ కుమార్ మాదిగ, జె.ఎల్లయ్య మాదిగ, ఎం.సుధాకర్ మాదిగ, పి.సునీల్ కుమార్ మాదిగ, ఎం.రాంప్రసాద్ మాదిగ, ఈ.శివకుమార్, జి.రేణుక మాదిగ, ఎం.దామోదర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే

వర్ధన్నపేట.అక్టోబర్24(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండల పరిధి లోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్ లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతుల పండించిన సన్న ధాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాలకు రూ 500 ల బోనస్ ను ప్రకటించడం జరిగిందన్నారు. కనీస మద్దతు ధర పొందాలంటే రైతులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలను పాటించాలి అన్నారు.ఏ గ్రేడ్కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు.కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టేక్యాబ్ ఛైర్మన్ మర్నేనీ రవీందర్ రావు, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరకుడు వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు మరియు ఐకెపి సంఘాల తదితరులు పాల్గొన్నారు..







## సిపిఎం 3 వ మహాసభను జయప్రదం చేయండి



స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్),అక్టోబర్ 24,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలో సీపీఎం పార్టీ మం డల కమీటి ఆధ్వర్యంలో నవంబర్ 4 న జరిగే 3 వ మహాసభకు జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్ కోరారు. ఈ సందర్భంగా గురువారం కృష్ణాజిగూడెం గ్రామంలో మహాసభ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భం గా సాదం రమేష్ మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగా పేదరికం, దారిద్ర్యం లేని సమసమాజా కోసం సీపీఎం పార్టీ దేశంలో ప్రజలను సమీకరించి బూర్జువ పార్టీలకు వ్యతిరేకంగా ఉద్యమాలు పోరాటాలు చేస్తుందని అన్నారు. దోపిడీ ఉన్నంతవరకు ఎర్రజెండా ముందుకు పోతుందని అందుకోసం మండలంలోని రైతులు, వ్యవ సాయ, కార్మికులు, అసంగటితరంగ కార్మికులు, దళితులు, గిరిజను లు, వృత్తిదారులు, మైనార్టీలు, మహిళలు, విద్యార్థులు, యువజను లు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై మండలంలో పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.చిల్పూర్ ప్రాంతంలో తెలంగాణ సాయుధ పోరాటంలో కృష్ణాజిగూడెం, వెంకటాద్రిపేట, మల్కాపూర్ తదితర గ్రామాలలో కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలలో పాల్గొని ఎంతోమంది అమరులైనారని పేర్కొన్నారు. చిల్పూర్ మండలం ఏర్పడి 10 సంవత్సరాలు దాటిన మండ లంలో ప్రభుత్వ పక్క భవనాలు లేక ఒక్కొక్క అధికారి ఒక్కో దగ్గర ఉండడం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు సంవత్సరాలు సిపిఎం పార్టీ నిర్వహించిన పోరాటాలు ఉద్యమాలు సమీ క్షించుకొని భవిష్యత్తు పోరాటాలు రూపొందించుకొనుటకు నవం బర్ 4న మండల కేంద్రంలోని మూడో మహాసభ జరుగు తుం దన్నారు. కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాస భను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు సాదం పరమేష్,గ్రామ కార్యదర్శి పోలు సం పత్, సాదం శ్రీనివాస్, సిపిఎం మండల సోషల్ మీడియా ప్రతినిధి, గద్ద కుమార్, పోలు శ్రీనివాస్, సాదం రాజు, ఉరడి రవి, సాదం రా మరాజు, ఉరడి మల్లయ్య, సాదం (గోటాలు) రాజు, నార బోయిన బిక్షపతి,సాదం ఐలయ్య,ముడిక బీమయ్య పాల్గొన్నారు.

# డిజిటల్ క్రాఫ్ సర్వే ప్రారంభం

### ఏ.ఈ.ఓ లపై సస్పెన్షన్ ఎత్తివేత

### మండల వ్యవసాధికారి హరి ప్రసాద్ బాబు

గీసుగొండ అక్టోబర్ 24 మెజర్నెన్యూస్ (సూర్య): ప్రతి కమతంలో వేసిన పంట ను ఫోటో తీసి ఆన్ లైన్ లో పెట్టి ప్రక్రియ డి.సి.ఎస్ ప్రారంభమైందని మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే లో క్షేత్రస్థాయిలో పలు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు గత సీజన్లో ఫైలెట్ ప్రాజెక్టు చేపట్టిన మండలాల్లో గుర్తించి కొన్ని వారాలుగా ఏఈవోలు ఈ యాప్ ను నిరసిస్తూ ఆన్ లైన్ ప్రక్రియను మొదలు పెట్టలేదని తెలిపారు. సమస్య పై జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అధికారులకు, ప్రభుత్వంలోని పెద్దలకు వినతిపత్రాలు సమర్పించామని, ఇదే విషయమై రాష్ట్రవ్యాప్తంగా (మాస్ లీవ్)సామూహిక సెలవులు పెట్టి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.కాగా నిన్న సాయంత్రం వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి ఏఈఓ రాష్ట్ర స్థాయి ప్రతినిదులతో మాట్లాడి అంతకు ముందు రోజు చేసిన ఏ.ఈ.ఓ ల పై పెట్టిన సస్పెన్షన్ ఎత్తివేసినట్లు తెలిపారు.శనివారం వరకు క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో ఏఈవోలు సమ్మె విరమించి డిసిఎస్ యాప్ డౌన్లోడ్ చేసుకొని సర్వే ప్రారంభించినట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి పంటల నమోదు మరింత పారదర్శంగా జరిగే అవకాశం ఉందని,ఒక సీజన్లో ఒక ఏఈఓ



5 ఎకరాల్లో అన్ని సర్వే నెంబర్లలో వేసిన పంట నమోదు నిర్దేశించిన కాలపరిమితిలో చేయటం చాలా కష్టంగా ఉండే అవకాశం ఉందన్నారు.గ్రామాల వారిగా క్షేత్రస్థాయి సహాయకులు కేటాయించాల్సిన అవసరం ఉందని,మహిళా ఏఈవోలు భద్రత కూడా ప్రశ్నార్థకంగా ఉందని ,ఊరికి దూరంగా మారుమూల ప్రాంతంలో దారులు కూడా సరిగా లేని సర్వే నెంబర్లు ఆన్ లైన్ చేసేటప్పుడు చేసేటప్పుడు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు రజిని, కావ్య ,స్మిత, అఖిల ,సంపత్ పాల్గొన్నారు.




## సీసీ కెమెరాల ఏర్పాటు ప్రతి ఒక్కరి బాధ్యత

### భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు

### పెట్రోల్ బంక్ యజమానులతో సమావేశం

భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: సీసీ కెమెరాలు ఏర్పాటు ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నిఈరోజు భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో డి.ఎస్.పి సంపత్ రావు ఆధ్వర్యంలోని పట్టణంలోని పెట్రోల్ బంకు యజమానులతో సీసీ కెమెరాల ప్రాముఖ్యత ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను సమావేశంలో వివరించారు. వ్యాపార వర్గాలందరూ ముందుకు వచ్చి పట్టణంలో ప్రతి చోట సీసీ కెమెరాలు ఏర్పాటుకు చేసేందుకు సహకరించాలని డిఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ చిట్యాల సిఐ మల్లేష్ అన్ని పెట్రోల్ బంకుల యాజమాన్యం పాల్గొన్నారు.

# ఆత్మగౌరవంఆత్మ అభిమానం కోల్పోతున్నాం

### విధి నిర్వహణలో వెసులుబాటు లేదు

### కుటుంబ సభ్యులతో ఉండే అవకాశం లేదు

### కనీస వసతి సౌకర్యాలకు దూరం

### ఒకే ఒకే రాష్ట్రం ఒకే పోలీస్ విధానం అదే మా ధ్యేయం

### బెటాలియన్ లో పనిచేస్తున్న కుటుంబ సభ్యుల ఆందోళనకు అదే కారణం

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 24 (మేజర్ న్యూస్): గత కొంతకాలం నుండి బెటాలియన్ లో పనిచేస్తున్న పోలీస్ కుటుంబ సభ్యులు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతున్నారు. ఒకే స్టేట్ ఒకే పోలీస్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన బాట పట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ఏదో ఒక ప్రాంతంలో ఈ తరహా నిరసనలు ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ములుగు జిల్లాలో సైతం ఫిఫ్త్ బెటాలియన్ లో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు చిన్న చిన్న పిల్లలతో మండుటెండలో జాతీయ రహదారిపై రాస్తారోకో చేసి తమ ఆవేదనను కన్నీళ్లతో చాటిచెప్పారు. కాగా ఈ ఆందోళనలకు ప్రధాన కారణం బెటాలియన్ లో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు తమ ఆత్మ అభిమానాన్ని, ఆత్మ గౌరవాన్ని కోల్పోతున్నామని ఆవేదన పోలీస్ సిబ్బందిని మరింత క్రుంగ దీస్తుంది. విధి నిర్వహణలో వెసులుబాటు లేకపోవడం, కనీస వసతులకు దూరమై విధులు నిర్వర్తించడం వారిని అన్ని రకాలుగా మానసికంగా కృంగదీస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో 13 బెటాలియన్లు ఉండగా వీటిలో సిటీ బెటాలియన్లు అయిన కొండాపూర్, యూసఫ్ గూడా, ఇబ్రహీంపట్నం ఈ మూడు బెటాలియన్ లో మాత్రం ప్రత్యేకమైన పని విధానాలు కొనసాగుతుండగా మిగతా పది బెటాలియన్ లో మాత్రం రికార్డు పర్మిషన్ 26 రోజులకు కొనసాగడం బెటాలియన్ సిబ్బంది ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుంది. ఒకే ఎంపిక ద్వారా తాము విధులలో చేరితే తమ కుటుంబ సభ్యులతో కలిసి ఉండలేని దుస్థితిలో తాము కొట్టుమిట్టాడుతున్నామని, తల్లిదండ్రుల ప్రేమకు, పిల్లల ప్రేమకు, కుటుంబ సభ్యుల ప్రేమకు దూరం అవుతున్నామని బెటాలియన్ పోలీసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిఎస్పి ర్యాంక్ కంటే కింద ఉండే అధికారులందరూ ఈ తరహా అవమానాలు, ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. గతంలో ఆంధ్రప్రదేశ్ లో ఉండే విధివిధానాలను పోల్చుకుంటే ప్రస్తుత తెలంగాణలో బెటాలియన్ పోలీసుల విధివిధానాలు మరింత కఠిన తరంగా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో సైతం ఉన్నత స్థాయిలోని కొంతమంది ఆంధ్ర అధికారులు నేటికీ తెలంగాణ పోలీసులను విధుల పేరుతో, నిబంధనల పేరుతో వెట్టి చాకిరి చేపిస్తున్నారని వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో 18 నుండి 20 రోజుల వరకు విధి నిర్వహణలో



ఉన్నప్పటికీ సెలవు దొరికేది. కానీ నేడు 26 రోజులపాటు కచ్చితంగా పనిచేయాలనే విధానం తమ నైతిక స్థైర్యాన్ని మరింత దెబ్బతీస్తుందని బెటాలియన్ పోలీసులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల నిర్వహణ, గణేష్ నిమజ్జనం, ఉత్సవాల సమయంలో ప్రత్యేక పరిస్థితులను తట్టుకొని సైతం తాము విధుల నిర్వర్తిస్తున్నామని కొన్ని కొన్ని ప్రదేశాల్లో విధి నిర్వహణలో కనీస వసతులు అయిన త్రాగునీరు, మరుగుదొడ్డి సౌకర్యం లేని




దుస్థితిలో సైతం తాము విధులు నిర్వర్తిస్తున్నామని అయినప్పటికీ రికార్డు పర్మిషన్ పేరుతో కుటుంబ సభ్యులకు దూరం చేసేలా ఉన్నతాధికారులు పెడుతున్న ఒత్తిడి తమను బాధిస్తుందని పోలీసులు ఆందోళన చెందుతున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే కష్టాలు కన్నీళ్లు తగ్గుతాయని మన రాష్ట్రం మనకు కావాలని పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో సమస్యలు పరిష్కారం కాకపోగా మరింత కఠినంగా మారడం తాము జీర్ణించుకోలేకపోతున్నామని వాపోతున్నారు. ఈ క్రమంలోనే దశలవారీగా అన్ని ప్రాంతాల్లో బెటాలియన్ పోలీస్ కుటుంబ సభ్యులు తమ కష్టాలను, కన్నీళ్లను రోడ్లపైకి వచ్చి చెప్పే పరిస్థితికి కారణంగా తెలుస్తుంది. ప్రభుత్వ ఉద్యోగం పేరుతో గొప్పగా చెప్పుకునే తాము విధి నిర్వహణలో ఎన్నో రకాల ఇబ్బందులను, అవమానాలను ఎదుర్కొంటున్నామని వారు వాపోతున్నారు. అయితే ప్రస్తుత మెస్ విధానం వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుంది. అంతేకాకుండా మెరుగైన భోజన వసతి కొంతమంది పోలీసులు దూరమవుతున్నారు. మెస్ నిర్వహణకు రికార్డు పర్మిషన్ పేరుతో కొంతమంది విధులకు కేటాయించడంతో బెటాలియన్లు ఎక్కువ సిబ్బంది ఇందుకోసమే కేటాయించవలసి వస్తుంది. ఏది ఏమైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు మరోసారి పునరాలోచించి విధుల పేరుతో వెట్టి చాకిరి నుండి తమకు విముక్తి కల్పించాలని బెటాలియన్ పోలీసులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

---



## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

### డిఎస్పి సంపత్ రావు

చిట్యాల, అక్టోబర్ 24 మేజర్ న్యూస్: చిట్యాల, టేకుమట్ల మండలాల పరిధిలో మానేరు పరివాహక ప్రాంతంలో అక్రమంగా ఇసుక ను తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని భూపాల్ పల్లి డిఎస్పి సంపత్ రావు అన్నారు. గురువారం మండలంలోని కాల్వపల్లి, కలికోట, మానేరు వాగు పరిసర ప్రాంతాలను తహశీల్దార్ హేమ రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి సంపత్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా అవసరాలకు ఇసుక వాడుకోవాలని అన్నారు. అక్రమంగా లాభార్జన ద్యేయంగా వ్యాపారం చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు తప్పని సరిగా నంబర్ ప్లేట్ నిబంధనలు ప్రకారం డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఇన్సూరెన్స్ తీసుకోవాలని లేని ఎడల వాహనాలను సీజ్ చేసి మోటార్ వెహికల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. డీఎస్పీ వెంట స్థానిక సిఐ మలేష్ యాదవ్, ఎస్ఐ శ్రావణ్ కుమార్, ఆర్ఐ భాస్కర్ల రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



---

## రెండో విడత దళిత బంధు లబ్ధిదారుల ఖాతాల్లో తక్షణమే నిధులు మంజూరుకు మంత్రి సీతక్క చొరవ చూపాలి

### ఏటూరు నాగారం డివిజన్ కమిటీ ఎన్నిక కార్యక్రమంలో రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్



ఏటూరు నాగారం అక్టోబర్ 24. మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం డివిజన్ కేంద్రంలో గురువారం రోజున ఏర్పాటు చేసిన రెండో విడత దళిత బంధు లబ్ధిదారుల మండల అధ్యక్షుడు మాదరి రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు కోకిల మహేష్ రాష్ట్ర కోఆర్డినేటర్ మడికొండ రమేష్ రాష్ట్ర సలహాదారులు కావేరి చిన్నికృష్ణ దర్శనాల సంజీవ హాజరయ్యారు.ఈ సందర్భంగా కోగిల మహేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రెండో విడత దళిత బంధు లబ్ధిదారులు ములుగు జిల్లాలో 1130 మంది ఎంపీక అయ్యారని వారికి మొదటి విడతగా గత ప్రభుత్వం ఒక్కొక్కరికి మూడు లక్షల రూపాయలు కేటాయించిందని ఎన్నికల కోడ్ వలన ఆ నిధులను లబ్ధిదారుల ఖాతాలో జమ చేయలేదని ఆ నిధులను ములుగు జిల్లా కలెక్టర్ గారి అకౌంట్లో ఉన్నాయని కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక మంత్రివర్యులు సీతక్క దళితుల ఆవేదనను గుర్తించి తక్షణమే రెండో విడత దళిత బంధు లబ్ధిదారులకు నిధులను మంజూరు చేసేలా అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు. అలా చేస్తే కచ్చితంగా గౌరవ మంత్రి సీతక్క కు పాలాభిషేకం చేస్తామని వారు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో రెండో విడత దళిత బంధు నిధులను విడుదల చేశారని కావున సితక్క గారు కూడా విడుదల చేసి దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోకిల మహేష్ కోరారు.దయచేసి దళితులను రాజకీయ పార్టీలకు ఆపాదించవద్దని గిరిజన బిడ్డగా దళితుల సంక్షేమం కోసం పనిచేయాలని వారి కోరారు ఈనెల 26వ తారీఖున క్యాబినెట్ మీటింగ్లో వీటిపై దళిత బంధు నిధులపై స్పష్టమైన ప్రకటన చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెండో విడత దళిత బంధు లబ్ధిదారులతో పాటు దళిత సంఘాల నాయకులను దళిత బిడ్డలను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కోకిల మహేష్ హెచ్చరించారు...అలాగే ఏటూరు నాగారం డివిజన్ నూతన అధ్యక్షులుగా కాళ్ళ రామకృష్ణ గారిని రాష్ట్ర కమిటీ నియమించింది ఏంత్వరలోనే గ్రామ గ్రామాన దళిత బంధు కమిటీలను నియమించనున్నట్లు కోగిల మహేష్ తెలిపారు... అనంతరం ఏటూరునాగారం డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి రెండవ విడత దళిత బంధు నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసేలా జ్ఞానోదయం కల్పించాలని వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ మడికొండ రమేష్ రాష్ట్ర గౌరవ సలహాదారులు కావేరి చిన్నికృష్ణ, దర్శనాల సంజీవ, మంగపేట మండల అధ్యక్షుడు బియ్యం శ్రీను, వాజేడు మండల దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు లాగల రవి, వెంకటాపురం మండల అధ్యక్షుడు కర్నే ఓంకార్ కన్నాయిగూడెం మండల అధ్యక్షులు మరియు దేపాక సాయిరాం, అలాగే వివిధ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పైన 16కు పాతార పెడుతున్న పోస్ట్ ఆఫీసర్లు .!!




**వృద్ధుల పింఛనల్లో నయ వంచన చూపిస్తున్న పోస్ట్ మ్యాన్లు**
**అడుగుతే పింఛన్ కట్ చేస్తామని బెదిరింపులు...**
**ఒక్కొక్క పోస్ట్ మాన్ కు రెండు లేదా మూడు ఊర్లలో పింఛన్ల పంపిణీ**
**ఈ లెక్కన చూస్తే ఒక సంవత్సరంలో పోస్ట్ మ్యాన్ల ఆదాయం ఎంత...?**
**వృద్ధులకు ఇచ్చే డబ్బులను తినడం ఎంతవరకు న్యాయం...?**
**బహిరంగంగానే చర్చించుకుంటున్న పింఛన్దారులు...!!**
**రాజకీయ నాయకులు,కలెక్టర్ దీనిపైన శ్రద్ధ పెట్టాలని కోరుకుంటున్నా లబ్ధిదారులు**

**బయ్యారం అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో వృద్ధులకు,వితంతువులకు, వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం 2016 ,3016 చొప్పున డబ్బులు ఇవ్వడం జరుగుతుంది. ఈ డబ్బులను పోస్ట్ ఆఫీసర్ల ద్వారా ఆయా గ్రామాలలో వృద్ధాప్య పింఛన్లు ఇవ్వడం జరుగుతుంది. కానీ దీనినే ఆసరాగా చేసుకొని పోస్ట్ ఆఫీసర్లు డబ్బు దండుకుంటున్నారు. ఒక్కొక్క పోస్ట్ ఆఫీస్ ఆఫీసర్లు ఒకటి లేదా రెండు,మూడు ఊర్లలో పింఛన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. ఇక్కడే అసలు కథ మొదలవుతుంది.

**అసలు కథ ఇక్కడే మొదలవుతుంది..!!**

ఒక్కొక్క గ్రామంలో 300 నుంచి 500 మందికి పింఛన్లు ఇవ్వడం జరుగుతుంది. అయితే పైన ఇవ్వాల్సిన 16 రూపాయలను ఇవ్వకుండా పోస్ట్ ఆఫీసర్లు వాళ్ల జేబులో వేసుకుంటున్నారు. 2000 రూపాయలు చేతిలో పెట్టి 16 రూపాయలు ఇయ్యకుండా వాళ్ళ జేబులో వేసుకుంటే పైన ఇవ్వాల్సిన 16 రూపాయలు ఇవ్వండి అని అడుగుతే మీ పింఛన్ కట్ చేస్తాము, బాగా మాట్లాడుతున్నవేంది అని బెదిరింపులకు గురి చేస్తున్నారు. వృద్ధులకు, వితంతువులకు ఇవ్వాల్సిన పింఛన్లు 16 రూపాయలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఏమైనా అంటే చిల్లర తెచ్చుకోపో ఇస్తా,తెగ రుబాబుగా మాట్లాడుతున్నావ్ ఏంది అని బెదిరిస్తున్నారని వృద్దులు బాధపడుతున్నారు. 2000 రూపాయల సరిపోవా ఒక 16 రూపాయలతోనే బిల్డింగ్ కడతావా అంటూ మాట్లాడుతున్నారని పెన్షన్ దారులు బాధపడుతున్నారు. ముందుకొచ్చి మాట్లాడదామంటే ఎక్కడ మా పింఛన్ రాకుండా చేస్తారని భయంతో ఇబ్బంది పడుతున్నామయ్యా అని చెప్పకు వస్తున్నారు. ఈ విధంగా చూసుకుంటూ పోతే ఒక పోస్ట్ మాన్ సంవత్సరానికి ఆదాయం ఎంత ఉండొచ్చు మీరే ఆలోచించండి. 1000 16=16000రూపాయలు అవుతుంది. ఈ లెక్కను చూసుకుంటే ఒక పోస్ట్ మాన్ ఆదాయం పింఛన్ల మీదనే ఒక సంవత్సరానికి ఎంత వస్తుందో ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. వీటికి తోడు ఉపాధి హామీ పథకంలో డబ్బులు సైతం కూలీలకు పోస్ట్ ఆఫీస్ నుంచి మంజూరు చేయడం జరుగుతుంది. వీళ్ళ నుంచి అంతో ఇంతో కమిషన్లు కూడా తీసుకున్నట్టు అక్కడక్కడ కూలీలు బహిరంగంగానే చెబుతున్నారు.

**పోస్ట్ ఆఫీసర్ల పైన నిఘా ఎక్కడ...?**

ప్రభుత్వం నుంచి వచ్చే పింఛన్లు పోస్ట్మాన్ సిబ్బంది ఇయ్యాల్సిన డబ్బులు ఇవ్వకుండా 16 రూపాయలు వెనకేసుకొని,అడిగిన వాళ్ళని బెదిరింపులకు గురిచేస్తున్న వారిపైన అధికారులు ఎందుకు ఎందుకు చర్య తీసుకోలేకపోతున్నారు. రాజకీయ నాయకులు సైతం దీని గురించి ఆలోచించాలని ముసలి వాళ్లు, వితంతువులు వేడుకుంటున్నారు. 16 రూపాయల లో ఏముందిలే అనుకుంటే పొరపాటు. ఆ 16 రూపాయలు లె అని చిన్నచూపు చూస్తే పొరపాటు.ఈ విధంగా వ్యవహరిస్తున్న పోస్ట్ ఆఫీసర్ల పైన పై అధికారులు అలాగే లోకల్ ఎమ్మెల్యే సైతం నిఘా పెట్టి అందరికీ డబ్బులు వచ్చే విధంగా చూడాలని పింఛన్దారులు కోరుకుంటున్నారు..

# మానవ హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మద్దిరాల వీరాస్వామి నియామకం



దంతాలపల్లి ఆక్టోబర్24 (సూర్య మేజర్ న్యూస్): మానవ హక్కుల సంఘం (హ్యూమన్ రైట్స్) తెలంగాణ రాష్ట్ర ప్రధాకార్యదర్శి గా దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన మద్ధిరాల వీరస్వామిని నియమించినట్లు జాతీయ అధ్యక్షులు గుండారెడ్డి మల్లికార్జున రెడ్డి తెలిపారు.మద్ధిరాల వీరాస్వామి గత ముప్పై సంవ్సరాలుగా ప్రజా ఉద్యమంలో పనిచేస్తూ మొదటగా ఎమ్మార్పీఎస్ లో మండల ప్రధానకార్యదర్శిగా ఉమ్మడి జిల్లా ప్రదాన కార్యదర్శిగా,తెలంగాణ మలిదశ ఉద్యమంలో మండల కమిటిలో పనిచేసి అందరికీ అందుబాటులో ఉండి వివిధ సామాజిక ఉ్యమాలలో శక్తివంచన లేకుండా కృషి చేస్తూ మానవహక్కుల సంఘం లో చేరి మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రధాకార్యదర్శిగా నియామకం జరగడంతో పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అసంఘం నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల వీరాస్వామి మాట్లాడుతూ నేను గత ముప్పై సంవత్సాలుగా వివిధ సామాజిక, రాజకీయ ఉదమాలలో ఉత్సాహవంతంగా పనిచేస్తున్న సందర్భంగా జాతీయ అధ్యక్షులు గుండారెడ్డి మల్లికార్జున్ రెడ్డి నన్ను గుర్తించి నాకు ఈ అవకాశం కల్పించినందుకు దన్యవాదాలు తెలియచేస్తూ ఎవరికి ఎలాంటి సమస్యవచ్చిన అందరికీ అందుబటులో ఉండి అందరిని కలుపుకొనిపోయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# సొంతగూటికి చేరిన దాట్ల మాజీ సర్పంచ్



దంతాలపల్లి అక్టోబర్24 (సూర్య మేజర్ న్యూస్):మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అనపర్తి మాణిక్యమ్మ వెంకటయ్య తన కుమారుడు బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న తో కలిసి , కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బాలాజీ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీలో చేరిన కార్యకర్తలు అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బట్టు నాయక్, బాలాజీ, సాదులింగారెడ్డి, నవీన్ రెడ్డి, గురుపాల్ రెడ్డి, గుగ్రాల లింగయ్య, మాజీ ఎంపీటీసీ కొమ్మినేని సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు గుండాల ఐలయ్య, మిడతపల్లి వీరన్న,తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ అధికారులపై దాడికి యత్నించిన ఇసుక మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలి



**తొర్రూరు తహసిల్దార్ జి శ్రీనివాస్**
**తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు,సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన**

తొర్రూరు అక్టోబర్ 24 మేజర్ న్యూస్( సూర్య )నెల్లికుదురు మండల రెవెన్యూ అధికారులపై దాడికి యత్నించిన ఇసుక మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలని తొర్రూరు తహసిల్దార్ జి. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం తొర్రూరు తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు కార్యాలయ సిబ్బంది నెల్లికుదురు రెవెన్యూ అధికారులపై దాడికి యత్నించిన విషయంపై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని సమాచారం మేరకు నెల్లికుదురు తహసిల్దార్ తన సిబ్బందితో కలిసి తనిఖీలకు వెళ్ళగా ఆకేరు వాగు నుండి అక్రమ ఇసుక రవాణా తరలిస్తున్న ట్రాక్టర్ ను అడ్డుకోగా... అక్రమ ఇసుక మాఫియా చేస్తున్న వారు తాసిల్దార్ రాజు మరియు సిబ్బందిపై ఇష్టం వచ్చిన బూతులు తిడుతూ దాడికి యత్నించిన ఘటనను ఖండిస్తున్నామని... ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిపై మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నర్సయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎండి బషీర్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ రెడ్డి, ఏఎస్ఓ చంద్రశేఖర్, కార్యాలయ సిబ్బంది దూగుంట్ల శ్రీనివాసరావు, నర్మద, జ్యోతి, వనిత, ప్రసన్న, సందీప్, యశ్వంత్, రమేష్, సుధాకర్, జానీ, రవి, ధరణి ఆపరేటర్ ప్రశాంత్, మీసేవ నిర్వాహకులు మూల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డిని పరామర్శించిన జర్నలిస్ట్ నాయకులు

### - తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్



దంతాలపల్లి అక్టోబర్24 (సూర్య మేజర్ న్యూస్) గురువారం, రోజున, ఇటీవల కాలంలో గాయపడి ట్రీట్మెంట్ చేయించుకుంటున్న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని , తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్,తోటి సహచర జర్నలిస్టులు వేల్పుల మహేష్ వీరాంజనేయులు పల్లె దేవేందర్ వెల్పుగొండ రమేష్ లు హైదరాబాదులో ఉన్న ఆమె సొంత నివాసం పరామర్శించడం జరిగింది

## సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### -మెసెంజర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షపతి



కేసముద్రం, అక్టోబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): ఈనెల 26వ తేదీన జరిగే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో దీపావళి కానుకగా సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన రెగ్యులర్, మినిమం టైం స్కేల్ ప్రకటన చేయకపోతే సమ్మె నోటీసు అందజేస్తామని తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షా ఎమ్మార్సీ మెసెంజర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ బిక్షపతి అన్నారు. గురువారం బిక్షపతి మాట్లాడుతూ..గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మె చేస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 9 సెప్టెంబర్ 2023న టీపీసీసీ అధ్యక్షుని హోదాలో హన్మకొండలో పాల్గొని సమగ్ర శిక్షా ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నెల రోజులలో రెగ్యులర్ చేస్తామని, బేసిక్ పే (మినిమం టైం స్కేల్) అమలు చేస్తామని,మీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.నవంబర్ మాసం లో మీడియా, ట్విట్టర్ ద్వారా సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తాము అని హామీ ఇచ్చినట్లు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎంతో పాటు పలువురు మంత్రులను చాలాసార్లు కలిసి తమకు న్యాయం చెయ్యాలని వినతి పత్రాలు అందజేసినప్పటికీ న్యాయం జరగలేదని బిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 169 మంది ఉద్యోగులు వివిధ కారణాలతో ప్రాణాలు కోల్పోయారని,వారికి ప్రభుత్వం చిల్లి గవ్వ సైతం ఇవ్వలేదని అన్నారు. 61 సంవత్సరాలు నిండిన వారిని నిర్దాక్షిణ్యంగా 100 మందికి పైగా ఉద్యోగులను తొలగించారని,వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేదని బిక్షపతి ఆరోపించారు. అదేవిధంగా సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని లేదా విద్యాశాఖ లో విలీనం చేసి రెగ్యులర్ చెయ్యాలని,తక్షణమే బేసిక్ పే (మినిమం టైం స్కేల్) అమలు చేయాలని, ఆరోగ్య బీమా కొరకు రూ. 10 లక్షలు, జీవిత బీమా కొరకు రూ.10 లక్షలు, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ రూ. 10 లక్షల సౌకర్యం కల్పించాలని,విద్యాశాఖ నోటిఫికేషన్ లో వెయిటేజ్ కల్పించాలని బిక్షపతి ప్రభుత్వాన్ని కోరారు.

## పెండింగ్‌లో ఉన్న డి ఎ బిల్లులను వెంటనే చెల్లించాలి - ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



దంతాలపల్లి అక్టోబర్24 (సూర్య మేజర్ న్యూస్):ఉద్యోగ, ఉపాధ్యా యుల పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దంతాలపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఐదు విడుతల డి.ఏ లను వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయులకు సంబంధించిన జి.పి.ఎఫ్. టి.జి.ఎల్.ఐ, మెడికల్ రీయింబర్స్మెంటు, సరండర్ లీవ్, సప్లిమెంటరీ బిల్లులో చేసిన శాలరీలు వంటి బిల్లులు నెలల తరబడి ఈ-కుబేర్ల లో పెండింగ్ లో ఉన్నవాటిని వెంటనే చెల్లించాలని, అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో పనిచేయుచున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు ‘మినిమమ్ బేసిక్’ వర్తింపజేయాలని,కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ప్రతి సంవత్సరము 10 శాతం చొప్పున పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, దంతాలపల్లి మండల విద్య అధికారిఎం.. శ్రీదేవి, దంతాలపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుఏ. శ్రీదేవి, జిల్లా కోశాధికారి కే. నాగ మల్లయ్య, యుటిఎఫ్ దంతాలపల్లి మండల అధ్యక్షులు కొండ యాకయ్య , ప్రధాన కార్యదర్శి కే .వంశీకృష్ణ, ఇ. రమేష్ , ఏ.చిరంజీవి, సాదిక్ ఆలీ ,రవి, చైతన్య, భవాని, కళ్యాణి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎరువు మందుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన వ్యవసాయ అధికారులు



ఇనుగుర్తి, అక్టోబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని ఎరువు మందుల దుకాణాలలో డివిజన్ వ్యవసాయ అధికారి ఆజ్మీర శ్రీనివాస్ రావు గురువారం తనిఖీలను నిర్వహించారు.ఎరువులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్,ఇన్ వాయిస్ లను పరిశీలించారు.ఈ పాస్ తో పాటు ప్రతి ఎరువుల డీలర్లు విధిగా స్టాక్ రిజిస్టర్,గోడౌన్ బ్యాలెన్స్,ఈ పాస్ మిషన్ బ్యాలెన్స్ సమానంగా ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు.ప్రతి ఎరువుల డీలర్ తమ షాపులో ఉన్నటువంటి అన్ని రకాల కంపెనీల ప్రిన్సిపల్ సర్టిఫికెట్,ఓ ఫామ్స్,ఎరువు,పురుగుమందుల లైసెన్స్ లో పొందుపర్చాలని తెలిపారు.ఎవరైన డీలర్లు నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం చిన్న నాగారం గ్రామంలోని రైతుల యొక్క పంట పొలాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్,వ్యవసాయ విస్తరణ అధికారి వి.భాస్కర్ పాటు రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయలు సహించేది లేదు



### -కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

### ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

దంతాలపల్లి (అక్టోబర్24 సూర్య మేజర్ న్యూస్) మండలంలోని స్థానిక రైతు వేదికలో డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మండలంలో 13 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున 13 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేసారు.అలాగే వారు మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో అధికారం లోకి వచ్చిన 10 నెలల్లోనే వివిధ అభివృద్ధి పనులను చేసామని అన్నారు.అనంతరం మండలంలోని ప్రభుత్వజిల్లా పరిషత్ పాఠశాలలో పాల్గొని వారు మాట్లాడుతూ దాతల సహాయంతో మూత్రశాలలు కట్టించి డోర్నకల్ నియోజకవర్గం లోని దంతాలపల్లి ప్రభుత్వ పాఠశాల ఆదర్శంగా నిలిచిందని, మూత్రశాలలు ఏర్పాటు చేయటానికి యుద్ధ ప్రాతిపదికన దాతలు ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు పేదింటి పిల్లలు వారికి పాఠశాలలో అన్ని మౌలిక సతుల కోసం పాఠశాల ఉపాధ్యాయులు ఒక్కొక్కరు ఒక్కొక్క మౌలిక వసతుల కోసం పాఠశాల ఉపాధ్యాయులు దాతలుగా ముందుకొచ్చి,కొంతమంది దాతల సహకారంతో మౌలిక వసతులు ఏర్పాటు చేసుకొని పాఠశాలను అభివృద్ధి దిశగా నడిపించాలని అన్నారు.పాఠశాలలో చదివే పిల్లలు దేవుళ్ల లాంటివారని, వారిని భవిష్యత్తులో ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు. అలాగే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అబ్దుల్ కలాం, మన్మోహన్ సింగ్ లాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్య బుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.ఎమ్మెల్యే డాక్టర్ రాం చందర్ నాయక్ స్థానిక సాయి బాలాజీ గార్డెన్ లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఏడు లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని నడపలేక తెలివిగా కేసీఆర్ తప్పుకున్నారని, మళ్లీ గెలిస్తే రాష్ట్రాన్ని నడపలేమని, రాష్ట్రాన్ని నడపలేని పరిస్థితుల్లో రాష్ట్ర ఆస్తులు అమ్మాల్సిన పరిస్థితి వస్తే, రాష్ట్ర ప్రజలు పరిగెత్తించి కొడుతారు అనే భయంతో తెలివిగాతప్పుకున్నారని హెద్దేవా చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రూప్ రాజకీయాలు చేస్తే సహించేది లేదని, యుగోలకు పోయి పార్టీలో చీలికలు చేసే వారిని, పక్కనుండి గోతులు తోడే వారిని, వెన్నుపోటు పొడిచే నాయకులను నమ్మేది లేదని, స్పష్టంగా చెప్పుతున్నానని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడే వారికి పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్ర రాజేశ్వర్, ఎంపీడీవో వివేక్ రామ్, తొర్రూర్ మార్కెట్ వైస్ చైర్మన్ బట్టు నాయక్,బాలాజీ, తండా రాములు,గుండగాని సైదులు,ఉప్పలయ్య, వ్యవసాయ అధికారిని వాహిని,మండల విద్యాధికారి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ ఇంట్రా అండర్ 23 క్రికెట్ టోర్నమెంట్ రన్నర్ ఆఫ్ గా నిలిచిన మహబూబాబాద్ జిల్లా క్రికెట్ జట్టు





మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య):–ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్ పి ఏ సహకారంతో నాలుగు రోజులపాటు వరంగల్ లో జరిగిన వరంగల్ హనుమకొండ మహబూబాబాద్, జనగాం భూపాలపల్లి, ములుగు జిల్లాల క్రికెట్ టోర్నమెంట్ అండర్ లీగ్, కమ్, నాకౌట్ టోర్నమెంట్ లో మహబూబాబాద్ జట్టు వరంగల్ మరియు ములుగు జట్లను ఓడించి ఫైనల్ కు చేరుకోవడం జరిగింది ఫైనల్ లో హన్మకొండ జట్టుపై ఓడి రన్నరప్ గా నిలవడం జరిగింది. ఈ సందర్భంగా అద్భుతమైన ప్రతిభ కనబరిచి వరంగల్ ములుగు జట్లను ఓడించిన మహబూబాద్ క్రికెట్ క్రీడాకారులను క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జిల్లా డబ్ల్యూ డి సి ఏ కార్యవర్గ సభ్యుడు బి అజయ్ సారధి రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జట్టు భవిష్యత్తులో మంచి ప్రతిభను కనబరిచి రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎదగాలని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. రన్నరప్ నిలిచిన మహబూబాద్ జట్టుకు ఉమ్మడి వరంగల్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ మరియు మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి మరియు వరంగల్ క్రికెటర్ అసోసియేషన్ బాధ్యులు కప్ ను అందించారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ క్రికెట్ అసోసియేషన్ సలహాదారు బి విజయ సారథి కోచ్ మెతుకు కుమార్ , కెప్టెన్ బి చరిత్ రెడ్డి జట్టు సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలకు దాతల సహకారం అభినందనీయం

### ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్




దంతాలపల్లి,అక్టోబర్ 24 : (సూర్య మేజర్ న్యూస్): దంతాలపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి దాతలు సహకారం చేయడం అభినందనీయమని ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. పాఠశాలలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్ల భవనానికి తన సొంత ఖర్చులతో (పెయింటింగ్) కలర్స్ వేయించినందుకు మండల కేంద్రానికి చెందిన సామాజిక విద్యావేత్త సేను రాజేష్ ను ఎమ్మెల్యే అభినందించి,సన్మానించారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం





### -పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బుర్ర దేవేందర్ గౌడ్

పరకాల రూరల్ అక్టోబర్ 24 మేజర్ న్యూస్:నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామ వాస్తువులు కోడెపాక ఐలయ్య 45 బుధవారం రాత్రి అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహాన్ని గురువారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం మరియు 50 కేజీల బియ్యం అందించడం జరిగింది. వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నాం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఐలయ్య కుటుంబానికి అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో నడికుడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్.మరియు గ్రామ కమిటీ అధ్యక్షులు జుంకాజువా కుమారస్వామి. తలగంపరాజు.కోడెపాక ఐలయ్య.బుర్ర సురేందర్.పాడి వివేక్ రెడ్డి.గుర్రాల సాంబ రెడ్డి. నాగూర్ల శ్రీనివాసరావు.తిప్పర్తి తిరుపతి రెడ్డి. కోడెపాకరాజమౌళి. జన్ను స్వామి.బుర్ర రఘు.కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తాటి చెట్టు పై నుండి జారిపడి గీత కార్మికునికి గాయాలు

దుగ్గొండి అక్టోబర్ 24 (మేజర్ న్యూస్ ):మండలంలోని మల్లంపల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం పరిధిలోని చంద్రయ్యపల్లిగ్రామానికి చెందిన గడ్డమీది చేరాలు గౌడ్ మల్లంపల్లిలోని తాటివనంలో గురువారంతాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తూ జారీ పడడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే గమనించిన తోటి గీత కార్మికులు చికిత్సా నిమిత్తం అంబులెన్స్ లో వరంగల్ ఎంజీఎంకు తరలించారు.ప్రమాదవశాత్తూ తాడిచెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలపాలైన గడ్డమీది చేరాలు గీతవృత్తినే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నారని ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుండెబోయిన రమేష్ గౌడ్,కందుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.గీత కార్మికుని కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.





**పుట్టినరోజు శుభాకాంక్షలు పంతం పార్థు**

**-ఇట్లు మీ డాడీ పంతం విజయేందర్, తమ్ముడు పంతం రోహన్**

## పోలీస్ అమర వీరుల త్యాగాలు మారువలేనివి

### దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు



దంతాలపల్లి ఆక్టోబర్ 24 (సూర్య న్యూస్ ):పోలీసు అమరవీరుల దినోత్సవం ఫ్లాగ్ డే వారోత్సవాలలో భాగంగా దంతాలపల్లి ఎస్ ఐ మరియు సిబ్బంది అద్వర్యం మండల కేంద్రం లో ఈరోజు బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజలతో ద్విచక్ర వాహనదారుల ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఈ ర్యాలీని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేని వని అన్నారు వారిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు,దేశంకోసం యువత ముందుకు రావాలని అవినీతిని అంతం చేసి దేశాన్ని కాపాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏ ఎస్సై,మరియు హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, రెడ్డి,రాజు,గణేష్,షెఫీ, మంగిలాల్,తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమకారుల ఫోరం

## అధ్యక్షుడిగా ఆరె జైపాల్ రెడ్డి



దుగ్గొండి అక్టోబర్ 24 (మేజర్ న్యూస్ ):తెలంగాణ ఉద్యమకారుల ఫోరం దుగ్గొండి మండల అధ్యక్షుడిగా ఆరే జయపాల్ రెడ్డి ని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆరె జయపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసారు. నియామకానికి సహకరించినజిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబ రావుకి ధన్యవాదాలు తెలియజేశారు.

## శభాష్ మానస

## మెడిసిన్‌లో మెరిసిన విద్యా కుసుమం



కురవి,అక్టోబర్ 24:మేజర్ న్యూస్ (సూర్య):ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుకొని నీట్ ర్యాంక్ సాధించిన విద్యా కుసుమం సీటు సాధించింది.నల్లెల్ల గ్రామానికి చెందిన అక్కినపల్లి.కృష్ణ-సైదమ్మ కుమార్తె మానస 2024 నీట్ పరీక్ష లో ర్యాంక్ సాధించి ఎంబీబీఎస్ సీటు సాధించింది.మారుమూల గ్రామంలో పుట్టి ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుకొని ఎంబీబీ ఎస్ సీటు సాధించి గ్రామానికి పేరు తెచ్చిన మానసను శబాష్ అంటూ గ్రామస్తులు అభినందించారు

## విద్యుత్‌తో రైతులు అప్రమత్తంగా ఉండాలి

### విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట

### మహబూబాబాద్ డి.ఇ.విజయ్



కురవిఅక్టోబర్24 మేజర్ న్యూస్ (సూర్య):వర్షాకాలంలో రైతులువిద్యుత్‌తో రైతులు అప్రమత్తంగా ఉండాలని డి ఇ విజయ్ అన్నారు.గురువారం కురవి మండలం రామచంద్రాపురం గ్రామంలోఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ మహబూబాబాద్ సర్కిల్ డివిజన్ కురవి సెక్షన్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ రైతులు మోటార్ల కి కెపాసిటర్లను ఏర్పాటు చేయడం వలన కరెంట్ వోల్టేజ్‌లో హెచ్చుతగ్గులను నివారించవచ్చునని తెలిపారు. తద్వారాలో వోల్టేజ్‌తో మోటార్లు కాలకుండా, సమస్యలను నివారించ వచ్చని ఆయన అన్నారు.ఏదైనా విధ్యుత్ సరఫరా లో ఏదైనా లోపం జరిగితే సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. రైతులు స్వంతంగా మరమత్తులు చేయరాదని, అలాంటి ప్రయత్నం చేస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇటీవల జరుగుతున్న విద్యుత్ ప్రమాదాలపై పలు సూచనలు చేసి జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో లైన్ మెన్ వెంకటేష్ ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.


# మహా పాదయాత్రను జయప్రదం చేయాలి



### మాల మహానాడు మండల అధ్యక్షులు కామిండ్ల వీరన్న.

కురవి అక్టోబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య):ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం అక్టోబర్ 25 న భద్రాచలంలో ప్రారంభం కానున్న మాలల మహా పాదయాత్రను జయప్రదం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షులు కామిండ్ల వీరన్న పిలుపునిచ్చారు.ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు మాలల మహా పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ 25 నుంచి డిసెంబర్ 1వరకు భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు జరుగు పాదయాత్రను మాలలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన అన్నారు. పాదయాత్రలో భాగంగా నవంబర్ 2న ఎడ్జెర్ల, కురవి, మహబూబాద్ లో జరుగు పాదయాత్రకు మండల మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వీరన్న కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల మాజీ కార్యదర్శి దబ్బెటి శంకర్,మండల సహాయ కార్యదర్శి కామెండ్ల ఆనందం,జిల్లా కార్యవర్గ సభ్యులు కలుగూర నాగరాజు,కురవి గ్రామ కార్యదర్శి బూరుగుల కృష్ణ,గ్రామ అధ్యక్షులు బూరుగుల ఉపేందర్, మాల మహానాడు నాయకులు దెబ్బేటి నారాయణ,బేతమల్ల నారాయణ, బూరుగుల వీరభద్రం,గండమాల రాజు,గండమళ్ళ రోశయ్య,కామిండ్ల వీరన్న,గాజుల వీరన్న, కమటం నాగేశ్వరరావు,మాజీ మండల అధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్,,బేతమల్ల సహాదేవ్,గండమాల వీరన్న,గాజుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పెట్టే రైతులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం




### - మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

గూడూరు అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య ): అన్నం పెట్టే రైతులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను నెరవేర్చాలని కెసిఆర్ పిలుపుమేరకు మండలంలోని బి ఆర్ ఎస్ నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటుచేసిన 48 గంటల నిరాహార దీక్ష కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు వారికి మద్దతునిస్తూ బిఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఉపాసదీక్షలో పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నం పెట్టే రైతులను మోసం చేస్తూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వరి పంటకు బోనస్ రైతుబంధు మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు వృద్ధులకు ఇస్తానన్న 4000 వేల పింఛన్ వికలాంగులకు ఇస్తానన్న 6000 రూపాయల పింఛన్ మహిళా విద్యార్థుల అందరికీ స్కూటీలు ఇవ్వాలని రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తూ మాయమాటలు చెప్పి పబ్బం గడుపుతున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎండి రహీం,నూకల సురేందర్ ,మాజీ ఎంపీపీ ఆరే వీరన్న, బోడ ఎల్లయ్య,కటార్ సింగ్,భూక్య సురేష్, హైమద్,విజయ్,చీదురు వెంకన్న ,టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు



# ప్రతీ ఒక్కరూ లేఅవుట్ నిబంధనలు పాటించాలి



## అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

తొర్రూర్ అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య )ప్రతి ఒక్కరు లేఔట్ నిబంధనలు పాటించాలని అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. గురువారం కంటాయపాలెం రోడ్డు లోని బృందావన ఎస్టేట్ వెంచర్ను మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లేఔట్ నిబంధనలు పాటించాలని ఎవరైతే లేఔట్ కు విరుద్ధంగా నిర్మాణాలు చేపడతారో మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎఫ్ టి ఎల్ మరియు బఫర్ జోన్ ఎఫ్ టి ఎల్ నుండి 100 మీటర్లు బఫర్ జోన్ నుండి 100 మీటర్ల వరకు ఎటువంటి ఇంటి నిర్మాణాలు వాణిజ్య నిర్మాణాలు చేపట్టకూడదని అన్నారు. ప్రతి ఒక్కరూ లేఔట్ అనుమతి తీసుకున్న తర్వాతనే నిర్మాణం చేపట్టాలన్నారు దానిలో గ్రీన్ ల్యాండ్ మున్సిపాలిటీ కార్యాలయానికి అప్పజెప్పాలన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో లేఅవుట్కు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారన్నారు. ఎల్ఆర్ఎస్ కూ అప్లై చేసిన వారందరూ మున్సిపల్ కార్యాలయంలో దాన్ని అప్రూవ్ చేసుకోవాలని అన్నారు. అంతకుముందు రెండోవార్డ్ లైబ్రరీ నందు ఆకస్మిక తనిఖీ చేశారు అందులో స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు ఈ కార్యక్రమంలో టిపి టీవీఎస్ రమేష్. హెల్త్ అసిస్టెంట్ రాజు. సానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## రూ.479 లక్షలతో బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

మొగుళ్ళపల్లి అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య ) ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని భూపాల్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండలంలోని ఇప్పలపల్లి మేదరమెట్ల గ్రామాల్లో పర్యటించి బీటీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. మండలంలోని ఇప్పలపల్లి గ్రామం నుండి పోతుగల్లు మీదుగా కొరికి శాల వరకు 3 కోట్ల పన్నెండు లక్షలతో బీటీ రోడ్డు, మేదరమెట్ల గ్రామం నుండి అంకుషాపూర్ వరకు ఒక కోటి 67 లక్షలతో నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ.. భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామన్నారు . గ్రామంలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే తక్షణమే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ రామ్ నర్సింహారెడ్డి, కేతిపల్లి తిరుపతిరెడ్డి, సంపెల్లి నరసింగరావు, పోలినేని లింగారావు, తక్కలపల్లి రాజు, చిట్యాల వ్యవసాయం కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, నడిగోడి రాము, బొల్ల పల్లి రాములు, అప్పం కిషన్, బద్ద%శీ%మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పల్లి గ్రామంలో ఘరానా చోరీ

## ఇంటిలో ఎవరు లేని సమయంలో విధ్వంసం

## 13 తులాల బంగారం 15 తులాల వెండి అపహరణ

పరకాల రూరల్ అక్టోబర్ 24 మేజర్ న్యూస్: పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కోరే విజయ్ కుమార్ ఇంటిలో ఘరానా చోరీ జరిగింది. బుధవారం ఉదయం పనులు నిమిత్తం వెళ్లగా ఇంటిలో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలో చొరబడి 13 తులాల బంగారం 15 తులాల వెండి అపహరణ కావడం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం బాధితుడు విజయ్ కుమార్ వివరాల ప్రకారం బుధవారం ఉదయం ఉద్యోగరీత్యా మరియు కుటుంబ సభ్యులందరం ఇంటికి తాళం వేసి వెళ్లగా మళ్లీ సాయంత్రం ఐదు గంటలకు వచ్చి చూసేసరికి బీరువా పగలగొట్టి బట్టలు చిందరవందరగా వేసి చోరి జరిగిందని 15 తులాల వెండి 13 తులాల బంగారం సుమారం 5,40,000 విలువ చేసే వస్తువులు దొంగిలించబడ్డాయని వెల్లడించారు పరకాల పోలీస్ స్టేషన్ లో విజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు పరకాల సిఐ క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుచున్నదని తెలియజేశారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి అనుహ్యాస్పందన



కురవి అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రంలోహొధరణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మహబూబాబాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అనుహ్యాస్పందన లభించింది. వైద్యశిబిరంలో ప్రముఖ గుండెవైద్యనిపుణులు డాక్టర్ బి అశోక్ కుమార్,హొజనరల్ ఫిజీషియన్ డాక్టర్ జి దీప్తి పాల్గొని సుమారు 140మందికి బిపి, షుగర్, ఈసిజి పరీక్షలు నిర్వహించారు. వైద్యశిబిరానికిహాజరయిన వారందరికి ఉచితంగా మందులను అందజేశారు. మహబూబాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాళ్ళ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత మెగావైద్యశిభిరంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రవిచంద్రారెడ్డి, అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ అనుమాల వెంకటేశ్వర్లు, సెక్రటరీ చాడా అశోక్ రెడ్డి, కోశాధికారి సిద్దార్థ్, లయన్స్ క్లబ్ సభ్యులు కరుణాకర్ రెడ్డి, టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, స్థానిక ప్రముఖులుహొనూతక్కి నరసింహారావు, వద్దుల సురేందర్ రెడ్డి, మేక దామోదర్ రెడ్డి, సంగెం భరత్, డాక్టర్ ఆర్ శ్రీనివాస్, దుడ్డెల వినోద్, సంగెం హర్షిత్, శ్రీనివాస్, ఆమెడ మల్లిఖార్జున్, దైదభద్రయ్య, కిన్నెర మల్లయ్య, మిర్యాల లచ్చయ్య, గంగరబోయిన రఘు, పిడమర్తి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కాంటాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

## - ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కీర్తి సత్యనారాయణ



గూడూరు అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్న 23 మంది అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసినందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కీర్తి సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్టు పద్ధతిలో ఒకేషనల్ అధ్యాపకులుగా పనిచేస్తున్న411 మంది ఒకేషనల్ అధ్యాపకుల సమస్యలను కూడా పరిష్కరించి వారిని కూడా రెగ్యులరైజ్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు

# బిఆర్ఎస్ పార్టీ సూచించిన సభ్యులనే కమిటీలో ఎన్నుకోవాలి



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య):- మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ మరియు ఎంపిక కమిటీల ఏర్పాటులో బీఆర్ఎస్ పార్టీ వార్డ్ కౌన్సిలర్లు సూచించిన సభ్యులను కమిటీ సభ్యులుగా నియమించాలని కౌన్సిలర్లు సూచించిన సభ్యుల పేర్ల జాబితాను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ కి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్ అందజేశారు.

# పోలీస్ అమరవీరులను స్మరించుకుందాం

## సిఐ రాజేష్ నాయక్

## డోర్నకల్ పట్టణంలో బైక్ ర్యాలీ




డోర్నకల్ :అక్టోబర్ 24 మేజర్ న్యూస్(సూర్య)పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగలను స్మరిస్తూ డోర్నకల్ సిఐ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో డోర్నకల్ పోలీస్ లు కోవ్వత్తుల ర్యాలీ మరియు డోర్నకల్ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సమాజం కోసం, దేశం కోసం పోలీస్ అమరవీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని వారి త్యాగాలను స్మరించుకుంటూ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని ప్రతి పౌరుడు బాధ్యతతో సమాజం పట్ల అంకితభావంతో ప్రవర్తించాలని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కానిస్టేబుల్స్, పట్టణంలో యువత పాల్గొన్నారు

## రేషన్ బియ్యం స్వాధీనం కేసు నమోదు



దుగ్గొండి అక్టోబర్ 24 (మేజర్ న్యూస్):పొనకల్ గ్రామంలో రెడ్డబోయిన కుమారస్వామి అనే వ్యక్తి ఇంటిలో 13 క్వింటాల రేషన్ బియ్యంగురువారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నీ లో జు వెంకటేశ్వర్లు తెలిపారు. లబ్ధిదారుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక ధరలకు అమ్ము తున్నాడని నమ్మదగిన సమాచారం రాగా టాస్క్ ఫోర్సు, దుగ్గొండి పోలీస్ సంయుక్తంగా దాడులు జరిపి 13 క్వింటాల బియ్యం స్వాధీనపరచుకొని రెడ్డబోయిన కుమారస్వామి పైన కేసు నమోదు చేశామని ఆయనతెలియజేశారు.

## ప్రజాశాంతికి భంగం కలిగించవద్దు

### -పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు



దామెర:సూర్య(మేజర్ న్యూస్)ఈమధ్యకాలంలో తరచూ ముస్త్యాలపల్లి గ్రామంలో జరుగుతున్న గొడవల దృష్ట్యా పరకాల రూరల్ సీ.ఐ. రంజిత్ రావు,దామెర ఎస్సై అశోక్ ముస్త్యాలపల్లి గ్రామంలో సందర్శించిన సందర్భంలో గ్రామస్తులతో మాట్లాడి, ప్రజాశాంతికి భంగం కలిగించవద్దని,ఒకవేళ కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించినా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని అన్నారు. అదే విధంగా దసరా పండుగ రోజు జరిగిన ఘటన విషయంలో చిలువేరు రాజేందర్ పై కేసు నమోదు కాగా అతడిని గురువారం రోజున దామెర ఎం. ఆర్,ఓ. ముందు బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారుద

## ప్రభుత్వ హాస్టల్‌లలో నిద్రించిన అధికారులు



మంగపేట, అక్టోబర్ 24, సూర్య(మేజర్ న్యూస్):జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హాస్టల్ నిద్ర లో భాగంగా మండల ప్రత్యేక అధికారి తుల రవి మండలంలోని అశ్రమ పాఠశాలను గురువారం రాత్రి సందర్శించి అన్ని వసతులు విద్యార్థుల కు అందుతున్నాయా లేదా అని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో భోజనం చేసి హాస్టల్ లో నిద్రించినట్టు ఆయన తెలిపారు. అదేవిధంగా బ్రాహ్మణపల్లి ఏహెచ్ ఎస్ హాస్టల్ ను మండల పంచాయతీ అధికారి కె. కిషోర్ సందర్శించి హాస్టల్ లో నిద్రించినట్టు తెలిపారు.


# హిందూ స్మశాన వాటిక, క్రిస్టియన్ సమాధులను మోడల్ స్మశాన వాటికగా అభివృద్ధి చేయాలి



### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి

కాజీపేట అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ మహా నగర పాలక సంస్థ కాజీపేటలోని 63వ డివిజన్ లో గల హిందూ స్మశాన వాటిక లో దీపావళి పండగ సందర్భంగా హిందువులు వేలాదిమంది స్మశాన వాటికకు వచ్చి వారి పూర్వీకులు తల్లిదండ్రుల సమాధులను శుభ్రం చేసుకుని సమాధులకు రంగులు, ముగ్గులు వేసి రకరకాల పూలతో మసాలాలను సమాధులను అలంకరించి దీపావళి పండగను జరుపుకుంటారు అదేవిధంగా నవంబర్ రెండవ తేదీన క్రిస్టియన్స్ ఆల్సోల్స్ డే ను కూడా ఇలాగే జరుపుకుంటారు ఈ రెండు స్మశాన వాటికలు 63వ డివిజన్లోనే ఉన్నాయి. ఈ పండగలను పురస్కరించుకొని ఒక్క 63 డివిజన్లో ఉండే ప్రజలే కాకుండా కాజీపేట హనుమకొండ హైదరాబాదు ఇతర దూర ప్రాంతాల నుండి కూడా ప్రజలు ఎక్కువగా వచ్చి వారి బంధువుల సమాధుల దగ్గర పండగలను చేసుకోవడం జరుగుతుంది. అందులో పెరిగిన పిచ్చి చెట్లను తొలగించి విద్యుత్ దీపాలు, మంచినీటి సౌకర్యాలు ఇలాంటి సదుపాయాలను తక్షణమే ఏర్పాటు చేసి రానున్న రోజుల్లో ఈ స్మశాన వాటిక లను ఒక మోడల్ స్మశాన వాటికలుగా రూపు రేఖలు మార్చే విధంగా నిధులను మంజూరు చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రావేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ వెంటనే అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి కృతజ్ఞతలు తెలిపి మోడల్స్ స్మశాన వాటికకు కావలసిన నిధులను వీలైనంత త్వరగా సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు.

# రైతులను రాజులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం



### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ ప్రతినిధి అక్టోబర్24 మేజర్ న్యూస్(సూర్య)రైతులను రాజులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.గురువారం సంగెం మండలం కాపుల కనపర్తి రైతు సేవా సహకార సంఘం పాలకమండలి సభ్యులు అధికారుల తో కలిసి నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల జీవితాలలో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.రైతుల సంక్షేమానికి వారి కుటుంబాల అభివృద్ధికి సొసైటీలు సేవా దృక్పథంతో చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.పాలకమండలి సభ్యులు, అధికారులు , సిబ్బంది ఒక టీం వర్క్ గా పనిచేసి రైతుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు.ఈ సందర్భంగా అర్హత ఉన్న ప్రతి రైతుకు 2 లక్షల లోపు రుణమాఫీ ప్రయోజనం పొందేలా అధికారులు కృషి చేయాలని కోరారు.అధికారుల నిర్లక్ష్యం వలన రైతులు నష్టపోకూడదని తెలిపారు. రుణమాఫీ కానీ రైతులకు 4వ విడతలో రుణమాఫీ అవుతుందాని, రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని అన్నారు.రైతు కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెంది ప్రశాంత జీవనం గడపాలనెదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.మార్కెటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేసి దళారుల నుండి రైతులకు రక్షణ కల్పించాలన్నారు. అనంతరం సంగెం మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న పోస్టుమట్రిక్ బాలుర వసతి గృహంను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్లనే వసతి గృహం నిరుపయోగంగా మారిందని, విద్యార్థులకు ఉపయోగపడేలా తిరిగి పున ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు



## మృతుల కుటుంబాలకు చేయూత



ఇనుగుర్తి, అక్టోబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో ఇటీవలే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోని మరణించిన కాడబోయిన కుమార్ కుటుంబ సభ్యులను గురువారం ఇనుగుర్తి మండల బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య,బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచులు జాటోత్ అరుణ-హరిచంద్, దార్ల రాముర్తి,పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న,పింగిలి శ్రీనివాస్,గండు నాగన్న, గాడుదుల రాజన్న,ఉమ్మగాని మల్లయ్యలు కలిసి 1 క్వింటా 25 కిలోల బియ్యం,వంట నూనెను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.అదేవిధంగా ఇటీవలే అనారోగ్యంతో మరణించిన కొమ్మనబోయిన పుల్లమ్మ కుటుంబ సభ్యులను బొబ్బిలి మహేందర్ రెడ్డి మరియు జాటోత్ హరిచంద్ నాయక్ లు పరామర్శించి వారి కుటుంబానికి 25 కిలోల బియ్యం,వంటనూనెను అందజేశారు.

## పాఠశాల భవనాన్ని నిర్మించారు దారి ఏర్పాటును మరిచారు

### దారి లేక ధర్మారం తండ

### పాఠశాల విద్యార్థుల ఇక్కట్లు

### పొలం గట్టే..పాఠశాలకు దారి



కేసముద్రం,అక్టోబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): చుట్టూ పంట పొలాలు... మధ్యలో ఆహ్లాదకరమైన వాతావరణంలో బడిని నిర్మించారు.. దారి ఏర్పాటు చేయడం మరిచిపోయారు.దీంతో బడికి వెళ్లడానికి దారి లేక విద్యార్థులు పొలం గట్టు పై నుండే పాఠశాలకు వెళ్లి వస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం ధర్మారం తండా గ్రామ పంచాయితీలో నిర్మించిన ప్రాథమిక పాఠశాల పంట పొలాల నడుమ ఉంది. గత 30 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ పాఠశాలకు దారి ఏర్పాటు చేయకపోవడంతో నాటి నుండి విద్యార్థులు పొలం గట్టు పై నుండి పాఠశాలకు వెళ్లి వస్తూ ఇబ్బందులు పడుతున్నారు.పంట పొలాల మధ్యనే ఉన్న బడి చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయగా గాలి వానలకు ఓ వైపు కాంపౌండ్ వాల్ పూర్తిగా కూలిపోయింది. వర్షం పడినప్పుడు పొలం గట్టు పై నుండి పాఠశాలకు వెళ్లేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.బడి చుట్టూ పంట పొలాలు ఉండడంతో తరచూ పాములు, తేళ్లు పాఠశాల ఆవరణలోకి వస్తుండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళన చెందుతున్నారు. పాఠశాలలో 13 మంది విద్యార్థులు ఉండగా ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా పాఠశాలలోని ఓ గదిలో నిర్వహిస్తున్న అంగన్ వాడీ కేంద్రంలో అంగన్ వాడీ టీచర్, ఆయాతో పాటు నలుగురు విద్యార్థులు ఉండగా వారు సైతం పొలం గట్టు పైనుండి అంగన్ వాడీ కేంద్రానికి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు దారిని ఏర్పాటు చేయాలని, కూలిపోయిన కాంపౌండ్ వాల్ స్థానంలో నూతన కాంపౌండ్ వాల్ నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# విద్యారంగమంతా ప్రభుత్వ రంగంలోనే ఉండాలి



### డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కక్కెర్ల కృష్ణమూర్తి

కేసముద్రం, అక్టోబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): విద్యారంగం అంతా ప్రభుత్వ రంగంలోనే ఉండాలని డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కక్కెర్ల కృష్ణమూర్తి అన్నారు. గురువారం మండలం కేంద్రంలో డిటిఎఫ్ కేసముద్రం మండల అధ్యక్షులు కీర్తి నాగయ్య అధ్యక్షతన ఏర్పాటైన మండల కమిటీ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ ఒక్కసారి తెలంగాణా విద్యా చిత్రాన్ని చూస్తే తెలంగాణ రాష్ట్రంలో 41,360 పాఠశాలలుంటే అందులో 26 వేల పాఠశాలలు ప్రభుత్వ రంగనానికి సంబంధించినవని తెలిపారు. జూనియర్ కాలేజీలు 2900 ఉంటే అందులో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు 410, డిగ్రీ కళాశాలలు 1000 ఉంటే అందులో 147 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయని వీటన్నిటిని బట్టి విద్యారంగమంతా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోనే ఉందని స్పష్టమవుతుందనీ ఆయన తెలిపారు. పాలకులు విద్య ఒక సామాజిక బాధ్యత అనే విషయాన్ని పక్కకునెట్టి, విద్యను ఒక పెట్టుబడిగా చూసారని,ఫలితంగా విద్యారంగమంతా ప్రైవేటు, కార్పొరేట్ సంస్థల చేతుల్లో కేంద్రీకృతమైందని,ఈ స్థితిలో దేశాభివృద్ధిని ఎలా ఆశించగలం అని ఆయన ప్రశ్నించారు.జాతీయ విద్యా విధానం 2020 భారత రాజ్యాంగం వెలుగులోనే నడుస్తుందని చెప్పక పోగా, నాలుగవ పేజీ రెండో పేరాలో ప్రాచీన సనాతన భారతీయ జ్ఞాన పరంపర, ఆలోచన జాతీయ విద్యా విధానం 2020 కి మార్గదర్శనంగా ఉంటుందని పేర్కొందని,అంతేకాదు విద్యలో ప్రయివేట్ శక్తులకు భాగస్వామ్యం కల్పించాలని పేజీ నంబర్ ఆరులో చాలా స్పష్టంగా పేర్కొందనీ,అనేక అశాస్త్రీయ అంశాలతో నిండి ఉన్న ఎన్ ఈ పీ 2020ని అనుసరించని కేరళ రాష్ట్రము బాటలో పయనిస్తే తెలంగాణ రాష్ట్రానికి శ్రేయస్కరమని కృష్ణమూర్తి అన్నారు. దేశమంతా అనేక ప్రగతిశీల విద్యార్థి సంఘాలు ఎన్ ఈ పి 2020ని రద్దుచేయాలని నిరసన కార్య క్రమాలు కూడా చేపట్టాయని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యకు బడ్జెట్ 11 శాతం కేటాయిస్తే ఇప్పుడది తెలంగాణ రాష్ట్రంలో 7.31 శాతానికి పడిపోయిందని,నిజానికి డిఎస్ కొఠారి విద్యకు రాష్ట్రాలు 30 శాతం బడ్జెట్ కేటాయించాలనే సూచనను చేశారని ఆయన తెలిపారు.ఢిల్లీ రాష్ట్రం విద్యకు 25 శాతం కేటాయిస్తే కేరళ 20 శాతం బడ్జెట్ కేటాయించిందని, ఢిల్లీ, కేరళ రాష్ట్రాలను తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల నియామకాల ప్రక్రియను చేపట్టాలని,విద్యార్థుల్లో ఉన్న అమూర్త జ్ఞానాన్ని, యాంత్రిక జ్ఞానాన్ని, సాంఘిక జ్ఞానాన్ని వెలికి తీసే విద్యకావాలని,దాని కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కీర్తి నాగయ్య, జిల్లా కార్యదర్శి భీముడు, జిల్లా కౌన్సిలర్, శ్రీనివాస్ బుచ్చిరెడ్డి,దూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మయుద్ధం సభను విజయవంతం చేయాలి



### ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నేత బిర్రు మహేందర్ మాదిగ

వర్ధన్నపేట , అక్టోబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామఅధ్యక్షుడు రాములు మాదిగ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నేత బిర్రు మహేందర్ మాదిగ వర్ధన్నపేట మండలం ఎమ్మార్పీఎస్ మాజీ సీనియర్ నాయకులు జన్ను రాములు మాదిగ పాల్గొన్నారు అనంతరం మహేందర్ మాట్లాడుతూ అక్టోబర్ 26న హనుమకొండ హంటర్ రోడ్డు డీ కన్వేషన్ హాల్ లో ఎమ్ఆపిఎస్ అనుబంధ సంఘాల మాదిగ ధర్మయుద్ధ మహాసభ ను నిర్వహిస్తున్నాం. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో మాదిగ మాదిగ యువకులు విద్యార్థులు హాజరుకావాలని తమదైన శైలిలో స్పష్టం చేశారురేవంత్ ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకోవాలని రేవంత్ రెడ్డి నిర్లక్ష్య ధోరణి విడనాడి వర్గీకరణ తక్షణమే అమలు చేయాలి సుప్రీంకోర్టు నిర్ణయాన్ని అమలు చేయకుండా మాదిగ జాతి వంచిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై మరో పోరాటానికి మాదిగ జాతి యావత్తు సిద్ధం కావాలి తెలంగాణ మాదిగ జాతి సమాజం ఎస్సీ వర్గీకరణ మీద మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద మరో యుద్ధానికి మాదిగ ప్రజలను సిద్దం కావాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అనిల్ మాదిగ వీరస్వామి మాదిగ రాజు మాదిగ నాగరాజు మాదిగ. సోమన్న మాదిగ తదితరులుగ్రామ యువకులు,విద్యార్థులు కుల పెద్దలు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుఅందజేత

వెంకటాపురం నూగూరు 24 సూర్యా మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆదేశాల మేరకు వెంకటాపురం కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఆర్థిక సాయం కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి చెక్కులు రావడంతో ఆలు బాకా గ్రామానికి చెందిన చిన్న బలుసు 60 వేల రూపాయలు నేలారిపేట గ్రామానికి చెందిన గుండమ్మల జయరాజుకు 13000 రూపాయల చెక్కలను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలోవెంకటాపురం కాంగ్రెస్ పార్టీ సి ఎ సి ఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు యువ నాయకులు బాలసాని వేణు గాంధార్ల నాగేశ్వరరావు రమేష్ బాబు మురళి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## అధికారులకు త్రైత సిద్ధాంత భగవద్గీత అందజేత



చెన్నారావుపేట అక్టోబర్ 24 (సూర్య మేజర్ న్యూస్): శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి దివ్య ఆశీస్సులతో గురువారం చెన్నారావుపేట మండలం లోని ఎల్లాయగూడెం గ్రామంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి లైవ్లివుడ్ మానిటరింగ్ టీం సభ్యులు సుబ్రహ్మణ్యం రెడ్డి, చెన్నారావు పేట ఎంపీడీవో శ్రీ వాణిల, ఏపీఎం ముక్కెర ఈశ్వర్ లకు త్రైత సిద్ధాంత భగవద్గీతల ను అందజేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్తులు సక్రమంగా ఉపయోగించుకుంటున్నారా లేదా తెలుసుకోవడానికి గ్రామాన్ని పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణుడికి కొబ్బరికాయలు కొట్టి పూజ సామాగ్రి సమర్పించారు. అనంతరం వారికి త్రైత సిద్ధాంతం గురించి తెలియజేసి వారికి త్రైత సిద్ధాంత భగవద్గీత, త్రైత సిద్ధాంత గ్రంధములు, క్యాలెండర్స్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- వరంగల్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు ఓం ప్రకాష్ ఆచారి త్రైత్ర, సాయిరాజ్, రావన్ చారి , నిర్మల త్రైత, గ్రామ కార్యదర్శి అవినాష్, విక్రమాచారి, తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక మాఫియాను అడ్డుకున్నందుకు రెవిన్యూ అధికారులను దూషించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

### తహసిల్దార్ నాగరాజు

నరసింహుల పేట అక్టోబర్ 24 సూర్యా మేజర్ న్యూస్. ఇసుక మాఫియాను అడ్డుకున్నందుకు రెవిన్యూ అధికారులపై దూషించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తహసిల్దార్ నాగరాజు. నెల్లికుదురు మండలం లో ఇసుక మాఫియా అడ్డుకోవడంలో ఆ కారణంగా దూషించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నల్ల బ్యాడ్జితో నర్సింహుల పేట తహసిల్దార్ కార్యాలయంలో ముందు సిబ్బంది నిరసన కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్ చెప్పిడి నాగరాజు నాయబ్ తహసిల్దార్ సంజీవ మరియు సిబ్బంది నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఇసుక మాఫియను అడ్డుకోవాలంటే అధికారులు భయపడుతున్నారని రెవిన్యూ అధికారులకు రక్షణ కల్పించాలి అని అధికారులు వేడుకుంటున్నారు

# రామవరంలో పెసా గ్రామసభ



### ఇందిరమ్మ ఇళ్ళు గిరిజనులకు ఇవ్వాలి

### సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని ఏక గ్రీవ తీర్మానం

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 24 సూర్య మేజర్ న్యూస్ : ఆదివాసీల సమస్యలన్నిటికీ సర్వరోగా నివారిణి లాంటిది పెసా చట్టమని మాజీ సర్పంచి కొర్స నర్సింహా మూర్తి అన్నారుఆదివాసీలకు స్వయం పాలనా, స్వయం నిర్ణయా దికారాలను ప్రసాధించిన పెసా చట్టాన్ని వెంకటాపురం మండలం బర్లగూడెం గ్రామపంచాయతీ ఆదివాసీలు తమకు తామే అమలు చేసుకుంటున్నారు. గురువారం రామవరం గ్రామం లో ఉపాధ్యక్షులు పాయం శ్రీనివాసరావు అధ్యక్షతన పలు సమస్యల పైన పంచాయతీ కార్యదర్శి తాటి మౌనిక పెసా గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో రామవరం, పర్శిక గూడెం గ్రామాల ఆదివాసీలు పాల్గొన్నారు. నలభై ఏళ్లుగా తమ సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని, మంచినీటి సమస్యను ఎదురుకుంటున్న పర్శిక గూడెం గ్రామానికి మంచి నీటి బోర్ మంజూరు చేయాలని, వ్యవసాయ బోర్లకు త్రి పేస్ కరెంట్ ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ళు గిరిజనులకు మాత్రమే ఇవ్వాలని మెజారిటీ సభ్యుల అంగీకారం తో పెసా గ్రామసభ తీర్మానాన్ని ఏక గ్రీవంగా ఏమోదించారు. గ్రామసభ జరిగిన అనంతరం మాజీ సర్పంచి కొర్స నర్సింహా మూర్తి పెసా చట్టం పైన ప్రజలకు అవగాహన కల్పించారు. ఆదివాసీల సమస్యలన్నిటికీ సర్వరోగా నివారిణి లాంటిది పెసా చట్టం అన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి గిరిజనుడు పార్లమెంట్ సభ్యుడి తో సమానం అని తెలిపారు



. ఆదివాసీలను పట్టి పిడిస్తూ ఉన్న సమస్యలు అన్నిటికి పెసా చట్టం ఒక పరిస్కార మార్గం అన్నారు. ఎల్ టి ఆర్ చట్టం, అటవీ హక్కుల గుర్తింపు చట్టాల పైన ఆదివాసీలు అంత సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. పెసా గ్రామసభలో చేసిన తీర్మాణాలను సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కరించాలని కోరినారు. రెండు వందల మంది ఓటర్లు ఉన్న పెసా హ్యాబిటేషన్ లో 100 మంది హాజరై తమ అంగీకారాన్ని తెలిపారు. ఈ కార్యక్రమం లో పెసా కార్యదర్శి గుండె బోయిన మాంతయ్య, మొబైలజర్ కుచ్చింటి చందర్ రావు ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం

### కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే

నర్సింహులపేట అక్టోబర్ 24 సూర్యా మేజర్ న్యూస్. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్.మండల కేంద్రంలో రైతు వేదిక ప్రాంగణంలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, డాక్టర్ రామచంద్రనాయక్ మండలంలోని 54 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి ప్రతి సంవత్సరం 3500 వందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. వచ్చే జనవరి లోపు డోర్నకల్ నియోజకవర్గానికి 3500 వందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. వచ్చే మార్చి లోపు వృద్ధులకు వితంతువులకు 4000 రూపాయల పింఛను, ఆడపడుచులకు 2500 రూపాయలు అందించనున్నట్లు





తెలిపారు. వచ్చే జనవరి నుండి తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈసారి డోర్నకల్ నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ మొత్తం 140 మంది లబ్ధిదారులకు అందించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలముందు మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రతి ఒక్క సంక్షేమ పథకాలు దశలవారీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యశ్రీ పథకాన్ని ఐదు లక్షల నుండి పది లక్షల వరకు పెంచామని కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వమని ఆయన అన్నారు. మండలంలోని మొన్న కురిసిన భారీ వర్షాలకు రోడ్లు, పది చెరువులు,కుంటలు తెగి భారీ నష్టం జరిగిందని రోడ్ల మరమ్మత్తు పూర్తి చేశామని తెగిన చెరువు కుంటలను త్వరలోనే మరమ్మతులు పూర్తి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులురాజశేఖర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దస్రు నాయక్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.